
## అమెరికా అధ్యక్ష రేసులో ఆసక్తి



2వ పేజీలో...

### పోటీ నుంచి తప్పకున్న వివేక్ రామస్వామి
### అమోవా నుంచే ట్రంప్‌కు లైన్ క్లీయర్

వాషింగ్టన్, : అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి వైదొలిగారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అయన మద్ధతు ప్రకటించారు. 2024 అమెరికా అధ్యక్ష ప్రాథమిక ఎన్నికల్లో భాగంగా అయోవా రాష్ట్రం నుంచి ప్రెసిడెన్షియల్ నామినేషన్ కోసం రిపబ్లికన్ పార్టీ నిర్వహించిన ఎన్నికల పక్రియలో పేలవ రీతిలో వెనుకబడడంతో రామస్వామి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 2023లో అయన అధ్యక్ష ఎన్నికల రేసులోకి దూసుకొచ్చి హాట్ టాపిక్‌గా మారారు. ఇమ్మిగ్రేషన్, 'అమెరికా ఫస్ట్' నినాదాలతో అయన అకర్షించారు.



## ఊరించనున్న నిర్మల మధ్యంతర బడ్జెట్

### మహిళలు, రైతులను ఆకట్టుకునేలా ప్రణాళిక
### వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా అడుగులు

న్యూఢిల్లీ, : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఇది మోదీ ప్రభుత్వ రెండో హయాంలో మధ్యంతర బడ్జెట్ కావడంతో.. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇది మధ్యంతర బడ్జెట్ కావడంతో పెద్దగా కేటాయింపులు ఉండకపోవచ్చు. అయినా ఉన్నంతలో ఆకర్షక పథకాలను ప్రస్తావించే అవకాశం ఉంది. ప్రధానంగా రైతులు, మహిళలను ఆకట్టుకునే పథకాలను ప్రకటించవచ్చు. లోక్‌సభలో మళ్లీ భారీ మెజార్టీతో గెలవాలని మోడీ ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం మోడీ ప్రభుత్వం రంగంలోకి దిగబోతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మధ్యంతర బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం అనేక పెద్ద ప్రకటనలు చేసే అవకాశం ఉంది. మోడీ హయాంలో బ్జడెట్ 2.0 ప్రతి తరగతి నుండి అధిక అంచనాలను కలిగి ఉంది. రైతులు, యువత, మహిళలకు ఈ బ్జడెట్ ప్రత్యేకం. లోక్‌సభ ఎన్నికల్లో మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించేందుకు మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా లాడ్లీ బహనా, లడ్కీ బహిన్ పథకాన్ని అమలు చేయవచ్చని మీడియా కథనాలు చెబుతున్నాయి.



## దావోస్‌లో పెట్టుబడులే లక్ష్యం

2వ పేజీలో...

### పలువురు ప్రముఖులతో సిఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ పేరుతో చేపట్టిన క్యాంపెయిన్‌ను ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా ప్రారంభించింది. సోమవారం దావోస్ చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులు అకర్షించేందుకు ప్రయత్నాలు మొదలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. అధికారులు కూడా పర్యటనలో భాగమయ్యారు. అంతా కలిసి ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. దావోస్ చేరుకున్న వెంటనే రేవంత్ బృందం ఇథియోఫియా డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెమెక్ హసెంటోతో సమావేసమైంది. పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంచుకున్న రూట్ మ్యాప్ అయనతో చర్చించారు.



## ఎపి పిసిసి చీఫ్‌గా.. వైఎస్ షర్మిల

### నియామకపు ఉత్తర్వులు జారీ
### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆహ్వానితుడిగా రుద్రరాజు

న్యూఢిల్లీ, : ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిలను కాంగ్రెస్ హై కమాండ్ నియమించింది. కాంగ్రెస్ అధిష్టానం ఓ ప్రకటనలో ఈ విషయం తెలిపింది. పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు ఒకరోజు ముందే పదవీకి రాజీనామా సంగతి తెలిసిందే. గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియామించింది.

2వ పేజీలో...





### అందుకే హాజరు కావడం లేదన్న రాహుల్
### నాగాలాంట్ చేరుకున్న న్యాయయాత్ర

## మోడీ రాజకీయ కార్యక్రమంగా అయోధ్య



న్యూఢిల్లీ, : రామ మందిర శంకుస్థాపన కార్యక్రమాన్ని బీజేపీ, అర్ఎస్ఎస్ సొంత పంక్షన్ లాగా నిర్వహిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇది ప్రధాని మోదీ చుట్టూ తిరిగే ఓ రాజకీయ కార్యక్రమం అని తాము భావిస్తున్నామని చెప్పారు. అందువల్లే తాము ఈ కార్యక్రమానికి హాజరు కావడం లేదని తెలిపారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా నాగాలాండ్ లో రాహుల్ పర్యటించారు. జనవరి 22న జరగనున్న రామ మందిర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరుకాకపోవడంపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర నాగాలాండ్‌కు చేరుకుంది. నాగాలాండ్ రాజధాని కోహిమాలో యాత్ర చేపట్టారు. రామమందిరం ప్రారంభోత్సవంపై అయన తొలిసారి స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రాజకీయ కార్యక్రమం అని , బీజేపీ-అర్ఎస్ఎస్ కలిసి చేస్తున్న ఫంక్షన్‌కు తాము అందుకే వెళ్లడం లేదన్నారు రాహుల్. తమకు అన్ని మతాలు సమానమేనని స్పష్టం చేశారు. హిందూ మతపెద్దలు కూడా ఈ కార్యక్రమానికి వెళ్లడం లేదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అయోధ్యలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ కార్యక్రమంగా మార్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రం నాగాలాండ్‌లోని కోహిమాలో విలేకరుల సమావేశంలో అయన పాల్గొన్నారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

## ఇడి విచారణకు రాలేనన్న.. కవిత

### నోటీసులపై ముందస్తుగా సమాచారం



## చేతికి చిక్కుతున్న.. అధికారం

నల్గొండ, యదార్థవాది ప్రతినిధి : తెలంగాణలో పదేళ్లు పాలించిన.. పింక్ పార్టీకి పారాభవాల పరంపర కొనసాగుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను ఇంటికి పంపించారు. ఇక తాము అధికారంలో ఉన్నప్పుడు గెలిచిన మున్సిపాలిటీలు కూడా ఇప్పుడు జారిపోతున్నాయి. అయినా నిస్సహాయంగా ఆ పార్టీ నేతలు చేష్టలుడిగి చూస్తున్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో దిగువస్థాయి నేతలు కూడా అధికార పార్టీవైపు చూస్తున్నారు. మున్సిపాల్టీల్లో క్యాడర్ కాంగ్రెస్ పార్టీ వైపు వెళ్తోంది. ఫలితంగా స్థానిక సంస్థల్లో అధికారం 'చేతి'కి చిక్కుతోంది.

## మధురలో శ్రీకృష్ణజన్మస్థానం కేసు



### సర్వే ఆదేశాలపై సుప్రీం స్టే విధింపు

సర్వే ఆదేశాలపై సుప్రీం స్టే విధింపు

న్యూఢిల్లీ, : ఉత్తరప్రదేశ్‌లోని మథురలో ఉన్న షాహి ఈద్గా మసీదులో సర్వే చేపట్టేందుకు సుప్రీంకోర్టు అనుమతి నిరాకరించింది. సర్వే కోసం కమిషనర్‌ను నియమించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం స్టే ఇచ్చింది. శ్రీకృష్ణుడి జన్మస్థలంలో మసీదును నిర్మించినట్లు కొందరు పిటీషనర్లు కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. లక్నోకు చెందిన అడ్వకేట్ రంజనా అగ్నిహోత్రి 2020లో ఆ కేసును దాఖలు చేశారు. 13.37 ఎకరాల వివాదాస్పద స్థలంలో మసీదును నిర్మించినట్లు ఆరోపించారు. అక్కడే కత్రా కేశవ్ దేవ్ ఆలయం ఉన్నది.

2వ పేజీలో...

షర్మిల పార్టీలో చేరే సమయంలోనే పదవీ వీడేందుకు సిద్ధమని రుద్రరాజు ప్రకటించారు. షర్మిల ఇటీవల తన పార్టీ వైఎస్ఆర్ టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశార. 2, 3 నెలల్లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే బాధ్యతలను షర్మిలకు హైకమాండ్ అప్పగించింది. తెలంగాణలో పార్టీ ఏర్పాటు చేసి పాదయాత్ర చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పాలేరు నుంచి బరిలోకి దిగాలని అనుకున్నారు. వివిధ కారణాలతో అక్కడి నుంచి పోటీ చేయడం వీలు పడలేదు. కాంగ్రెస్ కార్యదర్శి కెసి వేణుగోపాల్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొనారు. ఏపీ పీసీసీ చీఫ్ గా ఉన్న గిడుగు రుద్రరాజు సోమవారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మల్లికార్జున ఖర్గేకు అందజేశారు. అయితే, గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. గిడుగు రుద్రరాజు ఏపీ అధ్యక్షుడిగా అందించిన సేవలను అభినందిస్తూ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వారంతా మొగ్గు చూపారని సిఎం రేవంత్ తెలిపారు. తెలంగాణలో ఉన్న వనరులు పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణాన్ని పారిశ్రామికవేత్తలకు వివరించనున్నారు. భారీ పెట్టుబడుల లక్ష్యంగానే ఈ టూర్ ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. దావోస్‌లో మూడు రోజుల పాటు 54వ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు జరగనుంది. దావోస్ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారు. పారిశ్రామిక పెట్టుబడులే లక్ష్యంగా అయన పర్యటన కొనసాగుతోంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బ్రెండి బోర్గ్, ఇథియోఫియా డిప్యూటీ పీఎం మేకొనెన్‌తో రేవంత్ భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, నైపుణ్యం పెంచే అంశాలపై మాట్లాడారు. దావోస్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితో ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడుల ప్రోత్సహ ప్రత్యేక కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, సీఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి, అజిత్ రెడ్డి ఉన్నారు. వివిధ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, సీఈవోలతో సీఎం

రేవంత్ రెడ్డి బృందం చర్చించి, ఒప్పందాలపై సంతకాలు చేయనుంది. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరుతుంది. నొవర్తిస్, మెడ్ ట్రానిక్స్, అస్ట్రాజనిక్, గూగుల్, ఉబెర్, మాస్టర్ కార్డ్, బేయర్, ఎల్డీసీ, యూపీఎల్ కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కలుస్తారు. మన దేశానికి చెందిన టాటా, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, జేఎస్‌డబ్ల్యూ, గోద్రెజ్, ఎయిర్ టెల్, బజాజ్, సీఐఐ; నాస్కం వ్యాపార ప్రతినిధులతో ఈ రోజు, రేపు సీఎం రేవంత్ రెడ్డి చర్చిస్తారు. వైద్యారోగ్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ప్రజల హెల్త్ డేటా రూపొందించే అంశంపై చర్చ జరగనుంది. ఈ చర్చా గోష్టిలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు యురోపియన్ కమిషన్ ఆరోగ్య ఆహార కమిషనర్, జెనీవా వరల్డ్ ఎకనామిక్ ఫోరం సెంటర్ ఫర్ హెల్త్ అధినేత, అక్సియోస్ చీఫ్ ఎడిటర్, రువాండ ఐటీ మంత్రి, మయో క్లినిక్ సీఈవో, టకేడా ఫార్మా కంపెనీ సీఈవో పాల్గొంటారు.

# ఇడి విచారణకు రాలేనన్న కవిత

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో విచారణను వేగవంతం చేసిన ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ సమన్లు జారీచేసింది. జనవరి 16న విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది. అయితే ఈడీ విచారణకు మంగళవారం హాజరు కావడం లేదంటూ ఎమ్మెల్సీ కవిత ఈడీకి లేఖ రాశారు. ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులకు కవిత ముందస్తుగా సమాచారం ఇచ్చారు. సుప్రీంకోర్టులో ఈ కేసు పెండింగ్ లో ఉందని ఈడీకి అమె గుర్తుచేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ మరోసారి విచారించనుంది. అందులో భాగంగా మాజీ సీఎం కేసీఆర్ కూతూరు, ఎమ్మెల్సీ కవితకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం16న విచారణకు రావాలని కవితకు జారీ చేసిన నోటీసులలో ఈడీ పేర్కొంది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహా అమ్ అద్మీ పార్టీ నేతల మెడకు చిక్కుకున్న ఈ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ పలుమార్లు విచారించింది. తెలంగాణ ఎన్నికల సమయంలో కవితను అరెస్ట్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. కానీ విచారణలో భాగంగా కవిత ఈడీ అధికారులకు సహకరించి, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈడీ అదేశాల మేరకు అమె వినియోగించిన ఫోన్లు, ఇతర పరికరాలు సైతం సబ్మిట్ చేయడం తెలిసిందే. చాలా రోజుల విరామం తర్వాత ఢిల్లీ లిక్కర్ కేసులో విచారణకు హాజురు కావాలని కవితకు ఈడీ సమన్లు జారీ చేయడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు సైతం ఈ కేసులో ఈడీ నాలుగోసారి నోటీసులు జారీ చేసింది. జనవరి 18న విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది.గత మార్చి నెలలో ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత ఈడీ విచారణకు పలుసార్లు హాజరైంది. ఈడీ అఫీసులో మహిళల విచారణ సీఅర్పీసీకి విరుద్ధం అంటూ అప్పటి నుంచి కవిత చెబుతూ వస్తున్నారు. దీనిపై అప్పుడే అమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నళిని చిదంబరం తరహాలో ఇంటి వద్దే ఈడీ తనను విచారణ చేయాలని కవిత కోరుతున్నారు. ఈ క్రమంలో ఈడీ లాంటి దర్యాప్తు సంస్థల తీరును తప్పుబడుతూ అమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇటీవల మళ్లీ ఈడీ ఆఫీసులో విచారణకు రావాలని నోటీసులు జారీ అవడంతో అమె సుప్రీంను ఆశ్రయించారు. అప్, వైసీపీ నేతలతో పాటు కవిత ఈ కేసులో విచారణను ఎదుర్కొన్నారు.

# మోడీ రాజకీయ కార్యక్రమంగా అయోధ్య



రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించిన కార్యక్రమానికి సంబంధించి హిందూ మతానికి చెందిన ముఖ్యమైన వ్యక్తులు కూడా ప్రశ్నలు లేవనెత్తారని అన్నారు. ఈ కార్యక్రమం ఎన్నికలకు సంబంధించినదిగా మారింది. అటువంటి పరిస్థితిలో, కాంగ్రెస్ అధ్యక్షుడు వెళ్ళకూడదని నిర్ణయించు కున్నారు. మేము అన్ని మతాలను గౌరవిస్తాము. అయితే మా పార్టీ, కూటమి నుంచి వెళ్లాలనుకునే వారు అక్కడికి వెళ్లవచ్చు అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ అయోధ్యకు వెళ్లబోనని సైగల ద్వారా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం అయోధ్య న్యాయ యాత్ర మార్గంలో లేదు. బీజేపీని ఎదుర్కోవడానికి భారత కూటమి పూర్తిగా సిద్ధంగా ఉందని రాహుల్ గాంధీ ప్రకటించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర అనేది భావజాల ప్రయాణం. భారత కూటమి

**మొదటిపేజీ తరువాయి...**

ఎన్నికల్లో బాగా పోరాడి విజయం సాధిస్తుందన్నారు. న్యాయ యాత్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం, కుల గణన వంటి అనేక సమస్యలను పరిష్కార మార్గంగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో భారత కూటమి పొత్తుపై స్పందించిన రాహుల్.. 'మేము బెంగాల్‌లోని మా మిత్రపక్షాలతో చర్చిస్తున్నాము, ప్రస్తుతం సీట్ల పంపకంపై చర్చలు జరుగుతున్నాయి. ఇందులో ఎటువంటి చిక్కు లేదు. అయితే, కొన్ని రాష్ట్రాల్లో సమస్య ఉందని అయన అంగీకరించారు. హింస జరిగిన తర్వాత కూడా ప్రధాని మోదీ ఈశాన్య ప్రాంతంలోని మణిపూర్‌కు వెళ్ళకపోవడంపై రాహుల్ తప్పుబట్టారు. నాగాలాండ్‌కు ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదన్నారు. ఇదిలావుంటే, అయోధ్య రామాలయం ప్రారంభమయ్యే జనవవరి 22వ తేదీన రాహుల్ జోడో యాత్ర అసోం చేరుకుంటుంది. గౌహతి లోని శివాలయంలో రాహుల్ ఆ రోజు ప్రత్యేక పూజలు చేస్తారు. మరోవైపు రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి బీజేపీని ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మిత్రపక్షాలతో సీట్ల పంపకాల చర్చలు సానుకూలంగా జరుగుతున్నాయన్నారు. కూటమిలోని చిన్న చిన్న సమస్యలు పరిష్కారమ వుతాయని, తాము కలసికట్టుగా విజయం సాధిస్తామని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం పోరాడేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. జనవరి 14న మణిపూర్‌లోని తౌబాల్‌లో ప్రారంభమైన యాత్ర సోమవారం సాయంత్రం నాగాలాండ్‌కు చేరుకుంది. అయోధ్యలో జనవరి 22న రామ మందిర ప్రతిష్ఠాపన జరగనుంది. వేడుకకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

# చేతికి చిక్కుతున్న అధికారం

**మొదటిపేజీ తరువాయి...**

గులాబీ పార్టీని వీడుతున్నవారిని అపలేని నిస్సహాయస్థితిలో ఆ పార్టీ నేతలు ఉన్నారు.బీఆర్ఎస్‌కు క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉంది. కానీ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో క్యాడర్‌లో ఆత్మస్థైర్యం దెబ్బదింది. బీఆర్ఎస్‌ను పట్టుకుని ఉంటే ఇక లాభం ఉండదని భావిస్తున్న స్థానిక సంస్థల నేతలు.. అధికార పార్టీవైపు చూస్తున్నారు. బహిరంగంగానే కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. అయినా బీఆర్ఎస్‌కు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు కూడా వారిని బుజ్జగించే ప్రయత్నం చేయడం లేదు. పోతే పోనియ్ అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 40కిపైగా మున్సిపాలిటీల్లో చైర్మన్, మేయర్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం ప్రకటించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగానే రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలకు చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. సొంత పార్టీలోని అసమ్మతి కారణంగా ఆ పార్టీ కౌన్సిలర్లు కూడా అవిశ్వాసం కోసం విపక్షంతో చేతులు కలుపుతున్నారు. అవిశ్వాసాలకు మద్దతు ఇస్తున్నారు. స్థానిక అధికారం చేతికి వస్తుండడంతో పదవుల కోసం కాంగ్రెస్ కౌన్సిలర్లు పోటీ పడుతున్నారు. మూడేళ్లపాటు విపక్షంలో ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు ఇప్పుడు తమకు అధికారం కవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ ముఖ్య నేతలు కూడా ద్వితీయశ్రేణి నేతల పదవులు కాపాడలేకపోతున్నారు.కిందిస్థాయి నేతలు, ప్రజాప్రతినిదులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెబుతుండడంతో ఆ పార్టీ క్యాడర్ క్రమంగా బలహీనపడుతోంబది. పార్లమెంట్ ఎన్నికల వేళ ఇది బీఆర్ఎస్‌కు ఇబ్బందిగా మారుతుందని పార్టీ సీనియర్లతోపాటు, రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి బీఆర్ఎస్‌కు సొంత క్యాడర్ 20 శాతం లోపే.. మిగతా క్యాడర్ అంతా పక్క పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వాళ్లే. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీలను ఎలా ఆకర్షించారో.. ఇప్పుడు కాంగ్రెస్ నేతలు కూడా అదేవిధంగా చేస్తున్నారు. రాజకీయాల్లో సిద్ధాంతం పరంగా ఉండే క్యాడర్‌ను ప్రోత్సహించడంతో బీఆర్ఎస్ విఫలమైంది. పక్కపార్టీల నుంచి వచ్చిన వారికే పదవులు ఇచ్చింది. దీంతో సొంత క్యాడర్‌తోపాటు పదవులు వచ్చిన వారు కూడా అధికారం కోసం పార్టీని వీడుతున్నారు.

# అమెరికా అధ్యక్ష రేసులో ఆసక్తి

తన బలమైన అభిప్రాయాలతో మొదట్లో చాలామందిని అకట్టుకున్నారు. ప్రెసిడెన్షియల్ రేసులో రిపబ్లికన్ ఓటర్లలో దృష్టిని అకర్షించగలిగారు. అయితే రామస్వామి ప్రచార వ్యూహం, విధానాలు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నినాదాలకు దగ్గరగా ఉండడం మైనస్ అయ్యింది. దానికి తోడు రామస్వామిపై ట్రంప్ బహిరంగంగానే విరుచుకుపడుతూ వచ్చారు. ఒహియో స్థానికుడైన వివేక్ రామస్వామి కేరళ నుంచి అమెరికాకు వలస వెళ్లిన తల్లిదండ్రులకు జన్మించాడు. అధ్యక్ష ఎన్నికల రేసులో నిలిచి ప్రధాన పోటీదారుల్లో ఒకరిగా నిలిచిన విషయం తెలిసిందే. వివేక్ రామస్వామి దారుణంగా విఫలమైన అయోవా రాష్ట్రం రిపబ్లికన్ కాకస్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనవిజయం సాధించారు. దీంతో రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ నామినేషన్ ప్రక్రియలో అయన తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకున్నారు. అయోవా ఓటింగ్‌ను బట్టి చూస్తే రామస్వామికి అంత సానుకూలత లేదని స్పష్టమవుతోంది. రామస్వామిని డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా వ్యతిరేకించారు. 'మోసం' అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయించారు. దీంతో భారతీయ-అమెరికన్ అయిన వివేక్ రామస్వామికి ఆదరణ తగ్గిపోయింది. అయోవాలో రామస్వామికి 7.7 శాతం ఓట్లు రావడంతో అయన నాలుగవ స్థానంలో నిలిచారు. ప్రైమరీలో కీలకమైన అయోవా కాకసన్ ఎన్నికల్లో ట్రంప్ మెజారిటీ ఓట్లు సాధించారు. ఐరాస మాజీ రాయబారి నిక్కీ హేలీ, ఎ÷-లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్‌లను వెనక్కి నెట్టి ట్రంప్ ముందు వరుసలో దూసుకుపోయారు. దీంతో రెండో స్థానం కోసం రాన్ డిశాంటిస్, నిక్కీ హేలీ మధ్య పోటీ నెలకొంది. ఇదే ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడిన భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. దీంతో

**మొదటిపేజీ తరువాయి...**

అయన కీలక నిర్ణయం తీసుకున్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకునేందుకు కొన్ని నెలల పాటు ప్రైమరీ ఎన్నికలు జరగనున్నాయి. అయోవాలో రిగిన పోలింగ్.. రిపబ్లికన్ అభ్యర్థిని ఎన్నుకునే పక్రియలో మొదటిది. అక్కడ ప్రస్తుతం విపరీతమైన మంచు కురుస్తున్నప్పటికీ ప్రజలు పెద్ద ఎత్తున ప్రజలు ఎన్నికల పక్రియలో పాల్గొనడం విశేషం. 1600 పోలింగ్ కేంద్రాల్లో జనం ఉత్సాహంగా ఓటింగ్ పక్రియలో పాల్గొన్నారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఇక ట్రంప్ అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతుండటం వరుసగా ఇది మూడోసారి. 2016లో ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టిన విషయం తెలిసిందే. అ తర్వాత 2020లో డెమోక్రటిక్ నేత జో బైడెన్ చేతిలో ఓటమిపాలయ్యారు. అ తర్వాత మళ్లీ ఇప్పుడు అధ్యక్ష పీఠం కోసం బరిలోకి దిగారు. అయితే, ఈ సారి ట్రంప్‌కు ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. ఇటీవలే ట్రంప్‌పై రెండు రాష్ట్రాలు వేటు కూడా వేశాయి. ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా కొలరాడో, మైన్ రాష్ట్రాలు అయనను నిషేధించాయి. దీనిపై అయన అమెరికా సుప్రీంకోర్టును అశ్రయించారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమి అనంతరం అయన మద్దతుదారులు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జో బైడెన్‌ను అడ్డుకునేందుకు 2021 జనవరి 6న యూఎస్ క్యాపిటల్‌పై దాడికి దిగిన విషయం విదితమే. వారిని సమర్థించి, హింసను ప్రేరేపించినట్టు ట్రంప్‌పై అభియోగాలున్నందున వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అయన అనర్హుడని కొలరాడో సుప్రీంకోర్టు ఇటీవల స్పష్టం చేసింది.

# తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డిది కీలకభూమిక

**నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తి స్థల్ వద్ద కాంగ్రెస్ నేతల నివాళి**

హైదరాబాద్, : తెలంగాణ ఏర్పాటుకు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీని ఒప్పించడంలో కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తి స్థల్ వద్ద జైపాల్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి కోమటిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో అయన మాట్లాడారు. తెలంగాణ తప్పకుండా వస్తుందని.. ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని నాయకులు, ఉద్యమకారులకు జైపాల్‌రెడ్డి చెప్పేవారు. హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం కాబోదని భరోసా ఇచ్చారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ ప్రతిపక్షాలు వేలెత్తి చూపకుండా పనిచేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు అయన పేరు పెట్టే విషయంపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. దివంగత నేత జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్‌లోని స్ఫూర్తి స్థల్‌లో పలువురు నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ రావడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. అయన ఆకాక్షించిన తెలంగాణను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. జైపాల్ రెడ్డి పేరు మీద కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు చేస్తామన్నారు. తెలంగాణ చరిత్రలో అయన పేరు నిలిచిపోతుందన్నారు.

# మధురలో శ్రీకృష్ణజన్మస్థానం కేసు

**మొదటిపేజీ తరువాయి...**

ఈ స్థలంలోనే కృష్ణుడు జన్మించిన చెరశాల ఉన్నట్లు పిటీషన్‌లో వాదించారు. ఈద్గాలో సర్వే చేపట్టాలని హిందువులు వేసిన పిటీషన్‌ను ముస్లింలు వ్యతిరేకించారు. శ్రీకృష్ణ జన్మభూమి అంశంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అలహాబాద్ హైకోర్టు అదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధించింది. మధురా షాహీ ఈద్గా మసీదులో సర్వేకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు పిటిషన్లు వేశారు. ఆర్కియాలజీ నిపుణులతో సర్వే జరపాలని సుప్రీం తీర్పు వెల్లడించింది. మధురలో దాదాపు 13.37 ఎకరాల భూమిలో ఉన్న శ్రీకృష్ణ అలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగాజేబు షాహీ ఈద్గా మసీదును నిర్మించాడని గతంలో హిందూ తరఫున పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ స్థలాన్ని శ్రీ కృష్ణ విరాజ్‌మాన్‌కు చెందినదిగా ప్రకటించాలని హిందూ సంస్థలు కోరాయి. మరోవైపు మసీదు ప్రాంతాన్ని కూల్చివేయవద్దని పిటిషన్లు దాఖలయ్యాయి. షాహీ ఈద్గా మసీదు లోపలి భాగంలో హిందూ దేవాలయాల చిహ్నాలు ఉన్నాయని హిందూ సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. శ్రీకృష్ణుడు జన్మించినప్రదేశంలో మసీదును నిర్మించారని హిందూ సంస్థలు వాదిస్తున్నాయి. దీనిపై సర్వే చేపట్టాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్లు వచ్చిన విషయం తెలిసిందే.

# ఊరించనున్న నిర్మల మధ్యంతర బడ్జెట్

**మొదటిపేజీ తరువాయి...**

నివేదికల ప్రకారం, అర్హత, ప్రమాణాలు, వార్షిక ఆదాయం, దాని ప్రయోజనాలపై చర్చ ప్రారంభమైంది. ఈ పథకం దేశంలోని మహిళల కోసం ప్రత్యేకంగా ఉంటుంది. ఈ పథకం మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించింది. లాడ్లీ బహనా పథకం బీజేపీకి భారీ అధిక్యాన్ని ఇచ్చింది. ఈ బడ్జెట్ ఈసారి మహిళలకు భారీగా నిధులు సమకూర్చే అవకాశం ఉంది. మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వ మహిళలు నేరుగా నిధుల డిపాజిట్, నైపుణ్యాభివృద్ధి పథకాల ద్వారా ప్రయోజనం పొందవచ్చు. మహిళా రైతులు ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద సంవత్సరానికి రూ. 6000 బదులు రూ. 12000 వరకు పొందవచ్చు. మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారి వేతనాన్ని పెంచవచ్చు.ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వ్యవసాయరంగ నిపుణులు పేర్కొంటున్నారు. గత బడ్జెట్ కంటే ఈ ఏడాది ఎక్కువ అర్థిక కేటాయింపులు చేయనున్నారు. 2013-14 అర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి 21,933 కోట్లు కేటాయించారు. ప్రస్తుత అర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ.1,25,036 కోట్లకు చేరింది. త్వరలో ఈ ఫండ్ భారీగా పెరిగే అవకాశం ఎక్కువగా ఉంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం ఫసల్ బీమా వంటి పథకాల్లో అర్థిక సబ్సిడీని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.

కష్టించిన ఫలితాన్ని నట్టింట నింపుకునే పండుగ. ఈ పంటల పండుగను దేశంలోని అనేకచోట్ల అనేక పేర్లతో, ప్రాంతాల వారీగా విభిన్నమైన రీతుల్లో వైవిధ్యభరితంగా జరుపుకున్నారు. ప్రతి ఇల్లూ పచ్చని తోరణమై, వీధి వీధీ జన సందోహమై, ప్రతి హృదయం ఆనందాల హరివిల్లయి, పట్టణ ప్రజలంతా పల్లెలకు తరలడంతో ఆనందం వెల్లివిరిసింది. ఒకచోట చేరి సంతోషాల్ని కలబోసుకుని సంబరం చేసుకున్నారు. సంస్కృతిని ప్రతిబింబించేవి పండుగలే. ఈ పండుగలు, ఉత్సవాలు, జాతరలు, కొలుపులు మొదలైనవన్నీ మన సంస్కృతిలో భాగం. తెలుగునాట సంక్రాంతిని ముఖ్యమైన పండుగగా చెప్పుకోవచ్చు. తెలుగునాట సంక్రాంతి, తమిళనాడులో పొంగల్, కేరళలో 'ఓణం' ఇటువంటి పండుగే. కన్నడ, మరాఠీ ప్రజలు కూడా ఈ పండుగను ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఇది పంటల పండుగ. పంట రైతు ఇంటికి చేరి ప్రతి ఇల్లు ధాన్యలక్ష్మితో కళకళలాడే సమయం ఇది. మొదటిరోజు భోగి, రెండవ రోజున సంక్రాంతి, మూడవ రోజున కనుమ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. సంక్రాంతి అంటే భోగి మంటలు, పాడిపంటలు, పిండి వంటలు మాత్రమే కాదు... రంగురంగుల ముగ్గులతో, పువ్వులు అలంకరించిన గొబ్బెమ్మలతో, హరిదాసు పాటలు, గంగిరెద్దుల ఆటలు, పతంగాల రెపరెపలు, కోడి పందేలు, కోలాటాలు, పిల్లల కేరింతలు, బంధు మిత్రుల పరామర్శలతో గ్రామాలు పంచరంగుల హరివిల్లుగా కనిపించింది. ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులతో స్వాగతం పలికాయి. గొబ్బిపాటల కోలాహలం, కోడిపుంజుల పోట్లాటలు, గంగెద్దుల హడావిడి తెలుగు లోగిళ్లలో సందడి చేశాయి. ఇకపోతే ఆంధ్రాలో కోడిపందాలు ఆగలేదు. తమిళనాట జల్లికట్టు ఆగలేదు. కేసులు, బైండోవర్లు,నిఘా మాటున కోడిపందాలు జోరుగా సాగాయి. కోడి పందాల మాటున కోట్లు చేతులు మారాయి. కోడిపందాలపై ఆంక్షలు ఉన్నా ప్రజలు తమకు నచ్చిన విధంగా పండగ చేసుకున్నారు. తెలంగాణలో మద్యం ఏరులై పారింది. పంతగుల జోరూ కొనసాగింది. పతంగులను ఎగరేయడం హైదరాబాద్‌లో కోలాహలంగా సాగింది. హైదరాబాద్ కైట్ ఫెస్టివల్ ఆనందంగా సాగింది. అయితే చైనా మంజాకు ఒక సైనికుడు, మరో ఇద్దరు పతంగులు ఎగరేస్తూ చనిపోవడం విషదంగా మిగిల్చింది. ఇక ఆంధ్రాలో మొత్తంగా రాజకీయ నేతలు కోరుకున్న విధంగా పందాలు సాగిన తీరుతో సంక్రాంతి ఎంజాయ్ చేశారు. ఏటా కోడిపందాల కోసం కోర్టుల చుట్టూ తిరిగే అవస్థ లేకుండా కోడి పందాలను జరుపుకున్నారు. ఇకపోతే కొందరికి సంక్రాంతి అంటే జూదం, తాగుడు, కోడిపందేలే అన్నట్టుగా ప్రజాప్రతినిధులే దగ్గరుండి నిర్వహించడమనే సంస్కృతి ఏయేటికాయేడు పెరుగుతోంది. పోలీసులు ఎంతగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా కోస్తా బరుల్లో పందెం కోళ్లు కత్తులు దూశాయి. ఎట్టి పరిస్థితుల్లో కోడిపందేలు నిర్వహించేందుకు వీలులేదంటూ పోలీసులు చేసిన హెచ్చరికలు గాలిలో కలిసిపోయాయి. ప్రజాప్రతినిధుల అండతో కోడిపందేలు పెద్దఎత్తున చేపట్టారు. సంప్రదాయం ముసుగులో నిర్వహించిన పందేల్లో వేలాది కోళ్లు నేలకొరిగాయి. ఇదే సందర్భంలో పందెంరాయుళ్లు చెలరేగిపోయారు. పందాల్లో కోట్లు చేతులు మారాయి. వీటి ప్రాంగణాల్లోనే ఏర్పాటు చేసిన గుండాట, పేకాట యథేచ్ఛగా కొనసాగింది. బరుల చెంతనే మద్యం ఏరులై పారింది. ముందుగా అనుకున్న ప్రాంతాల్లోనే కోడి పందాలు నిర్వహించిన పందెంరాయుళ్లు ఈసారి రాత్రికి రాత్రే కొత్త బరులను ఏర్పాటు చేసుకోవడం విశేషం. ఈ బరుల్లో కోడి పందేలను కొందరు ప్రజాప్రతినిధులు స్వయంగా పర్యవేక్షించడం గమనార్హం. పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు పందాలను వీక్షించారు. వందలాదిగా తరలివచ్చిన కార్లు, వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, జనంతో తిరునాళ్ల వాతావరణం నెలకొంది. మినీస్టేడియం తరహాలో బరి చుట్టూ గ్యాలరీ ఏర్పాటు చేసుకుని మరీ పందాలను నిర్వహించారు. వీఐపీలు, వీవీఐపీలకు ప్రత్యేక గ్యాలరీలను కేటాయించారు. పలువురు మహిళలు సైతం ఇక్కడ పందేలను వీక్షించగా వారి కోసం ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేశారు. పందాలను వీక్షించేందుకు వచ్చిన ముఖ్యులకు ఆతిథ్యం ఇచ్చేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. ఇక కార్లు, ఇతర వాహనాల పార్కింగ్ కోసం ఖాళీ స్థలాలను సిద్ధం చేశారు. బరితో పాటు పార్కింగ్ స్థలాల్లో బందోబస్తు కోసం ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందిని నియమించారు. ఇక తమిళనాడుతో జల్లికట్టు పోటీలు వైభవంగా మొదలయ్యాయి. మధురై కేంద్రంగా ఈ సంప్రదాయక్రీడ నిర్వహణకు అడ్డులేకుండా పోయింది. ప్రజాప్రతినధులే ఈ సంప్రదాయ క్రీడా పోటీలను ప్రారంభించగా పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన యువకులు ఉత్సాహంతో తిలకించారు. మొత్తంగా మూడురోజులు మజాగా గడిపారు.

మహనీయుడు ఆయన. నేటి యువతకు స్వామి వివేకానంద బోధనలు అనురణీయం. నిర్వీర్యమై, నిరాశా నిస్పృహలో కొట్టుమిట్టాడుతున్న యువత మేల్కోవాలి. భారత దేశంలోఎందరో మహానుభావులు అప్పుడప్పుడూ తళుక్కున మెరిసి జాతిని మేల్కొలిపారు. సమాజాన్ని రుజువర్తనలో పెట్టే ప్రయత్నాలు చేశారు. ఆ తరవాత వారి అడుగు జాడల్లో నడిచి దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లిన వారూ ఉన్నారు. అలాంటి మహానుభావుల్లో స్వామి వివేకానందుడు అగ్రగణ్యుడు అని చెప్పక తప్పదు. వివేకానందుడు హిందూసమాజ పునరుజ్జీవ నానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ఆయన బోధనలు ఇప్పుడు ప్రపంచ మానవాళి అనుసరిస్తూ ముందుకు సాగుతోంది. నిరాశలో కూరుకుపోయిన నేటియువత మేల్కోవాలి. జాతిని జాగృతం చేసే బాధ్యతను తీసుకోవాల్సి ఉంది. వివేకానందుడు ఒక అధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. విచ్ఛిన్నకర శక్తుల ప్రాబల్యం పెరుగుతున్న క్రమంలో దేశాన్ని జాగృతం చేయాల్సిన అవసరం ఇప్పుడే ఉంది. తమకోసం..తమవారి కోసం ..ఈ దేశంకోసం వారు నడుం బిగించాల్సి ఉంటుంది. దేశాన్ని రక్షించుకో వాల్సిన అవసరం మేరకు అడుగులు వేయాలి. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి. జాతిని జాగృతం చేసి దేశ ఐక్యతకు నడుంబిగిస్తేనే ..నవశకం ఆరంభం కాగలదని గుర్తించాలి. మహాత్ముల జీవితాలను చదవి ఉత్తేజితం కావాలి. ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు.. అంటాడు స్వామి వివేకానంద.. ఆయన మాటలన్నీ ప్రేరణకు స్ఫూర్తిగా నిలిచేవే. భారతదేశాన్ని చదవాలంటే వివేకానందుణ్ని చదివితే చాలు. రామకృష్ణ పరమహంస వద్ద నాలుగేళ్ల శుశ్రూషలో నరేంద్రుడు

వివేకానందుడు ఆరంభించాడు. వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం, సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవా త్మక భావాలు ఇప్పటికీ అనుసరణీయంగా ఉన్నాయి. మృత ప్రాయంగా ఉన్న వ్యవస్థకు కొత్త ఊపిరిపోసి, కొత్త నెత్తురు ఎక్కించిన పునరుజ్జీవన, జాతీయోద్యమ, విప్లవోద్యమ కేంద్ర స్థానమైన బెంగాల్ మాగాణంలో ఉద్భవించిన మేధావి వివేకానందుడు. మనషిలో నిగూఢమై ఉన్న పరిపూర్ణ త్వాన్ని వ్యక్తం చేయించేది విద్య అని వివేకానందుడు నిర్వచించాడు. జీవితాన్ని నిర్మించడమూ, సద్గుణ సంపన్నులైన మనుషులను రూపొందించడమూ విద్య ఆశయాలుగా ఆయన పేర్కొన్నాడు. విద్యలో సమాన అవకాశాలను కల్పించిన ప్రాచీన నలంద, తక్షశిల, విక్రమశిల, వల్లభి విద్యలయాల సుసంపన్న సంప్రదాయాన్ని పునఃప్రతిష్ఠింప చేయాలని, ప్రభుత్వము, పౌరసమాజం విద్యను అందించడమే ప్రథమ కర్తవ్యంగా చేపట్టాలని ప్రజలను చైతన్యవంతం చేశాడు. ఆ నాటి సమాజంలో వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవాత్మక భావాలు ఇప్పటికీ ప్రాసంగికతను కలిగివున్నాయి. పునరుద్ధరణవాద, తిరోగమన, విచ్ఛిన్నకర శక్తుల, సామాజిక బాధ్యత లేని పెట్టుబడి దారీ శక్తుల ప్రాబల్యంతో పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకానందుని కృషిని కొనసాగించడమే మార్గం. దేశం పరాయిపాలన నుంచి విముక్తం అయ్యాక స్వార్థ రాజకీయ శక్తుల చేతుల్లో ఓడిపోతోంది. ఈ క్రమంలో యువత బాగా ఆలోచించాలి. పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకా నందుని కృషిని కొనసాగించడమే మార్గంగా ఎంచుకోవాలి. పేదవాని కష్టంతో పైకి వచ్చిన పాలకులు.. వారి బాగోగులను పట్టించుకోవడం లేదు.

ఎప్పుడో వివేకానందుడు ఇలాంటి వన్నీ తన ప్రసంగాలతో ప్రపంచాన్ని ఉర్రూత లూగించారు. ఎంతో తత్వజ్ఞానం పొందిన స్వామి వివేకానంద మనలో ఉన్న జాడ్యాన్ని తొలగించి... ఉత్తేజితం చేసి ప్రేరణ కల్పించడానికి పుట్టిన ఓ మహాయుగకర్తగా భావించాలి. ప్రతి మతంలోను,ప్రతి సిద్ధాంతంలోను, ఎంతో కొంత మంచి వుంటుంది. సోదరప్రేమ గురించి ప్రసంగాలు మాని, ఆ ప్రేమను కార్యరూపంలో ప్రదర్శించండని పిలుపును ఇవ్వడమే కాదు.... ఆచరించి చూపాడు. వివేకానందుడు ప్రవచించిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమే. దరిద్ర నారాయణసేవే పరమధర్మమని వివేకానందుడు అంటారు. మానవాళికి చైతన్య దీప్తిగా స్వామి వివేకానంద విశ్వవిఖ్యాతి పొందినాడు. కర్మ, భక్తి, రాజ, జ్ఞాన యోగాలపై ఆయన చేసిన రచనలు ఆత్మశక్తిని వెలికితీసే ఆయుధా లు. గాంధీలాంటి అహింసా మూర్తులకూ, సుభాష్ చంద్రబోస్, అరవింద్ ఘోష్, జతిన్‌దాస్ లాంటి అతివాదులకూ వివేకానందుడు స్ఫూర్తిగా నిలిచారు. అలాంటి బాటలో మనమెందుకు నడవకూ డదన్న ఆలోచన చేయాలి. ప్రాచీన కాలపు గ్రీసులో సోక్రటీసు గొప్ప గురువు. ప్లేటో గొప్ప శిష్యుడు. గురువంటే రామకృష్ణుడు. శిష్యుడంటే వివేకానందుడు అలా ఉద్భవించారు. ప్రజలు విద్యకు, విజ్ఞానానికి దూరంగా మూఢవిశ్వాసాలకు ,దారుణ సాంఘిక దురా చార కబంధహస్తాల్లో నలిగి పోవడం చూడలేక చైతన్యదీప్తి రగిలిం చాడు.భారతీయ మూలాల నుండి నిజమైన వేదాంత దృక్పథాన్ని రూపొందించి, జాతిమత పరమైన అన్ని రకాల అధిపత్యాలను, రూపుమాపే ప్రజాస్వామిక సిద్ధాంతంగా మార్చాడు. 1893లో చికాగో నగరంలో ప్రపంచ మత సదస్సుకు హాజరై భారతీయ తత్వసారాన్ని అద్భుత రీతిలో తెలియజేసి, ప్రపంచాన్ని ఆకట్టుకున్నాడు.

# వలసల పర్వం...అటు నుంచి ఇటు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి : శీతాకాలంలో కూడా ఏపీ రాజకీయాలు రోహిణి కార్తె వేడిని తలపిస్తున్నాయి. ముఖ్యంగా అధికార వైసీపీలో ఈ హీట్ ఎడారి వాతావరణాన్ని సృష్టిస్తోంది. వడదెబ్బ తగిలినట్లుగా పార్టీ నీరసించిపోతోంది. నిర్వీర్యమైపోతోంది. ఇందుకు కారణం వైసీపీ అధినేత, సీఎం జగన్ తీసుకొనే నిర్ణయాలు. జగన్ తీరు, వైఖరి, తీసుకుంటున్న నిర్ణయాలతో వైసీపీ వరుస షాకులు తగులుతున్నాయి. అసెంబ్లీ నియోజకవర్గాల మార్పుతో ఎమ్మెల్యేలలో తీవ్ర అసంతృప్తి నెలకొనగా ఒక్కొక్కరు జగన్ మోహన్ రెడ్డికి బై బై చెప్పేస్తున్నారు. టటా వీడుకోలు ఇక సెలవూ అంటూ పార్టీని వీడుతున్నారు. వారిని ఆపడానికి జగన్ నియమించుకున్న బృందం ఎంత ప్రయత్నించినా, స్వయంగా జగన్ వారికి హామీలు గుప్పించినా ఫలితం ఉండటం లేదు. వైసీపీలో నేతల రాజీనామాల పర్వానికి ఫుల్ స్టాప్ పడడం లేదు. మంగళగిరి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డితో మొదలైన ఈ నేతల రాజీనామాల పరంపర అడ్డూ ఆపూ లేకుండా కొనసాగుతూనే ఉంది. తాజాగా కర్నూలు వైసీపీ ఎంపీ సంజీవ్ కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎంపీ పదవికి కూడా రాజీనామా చేశారు. ఇక రేపో మాపో ఉమ్మడి కృష్ణా జిల్లా పెనమలూరు సీనియర్ ఎమ్మెల్యే పార్థసారథి కూడా వైసీపీని వీడడం ఖాయమైంది. సంక్రాంతి లోపే పార్థసారథి వైసీపీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తుంది. వీరు చాలరన్నట్లు ఉరుములేని పిడుగులా.. ఉమ్మడి కృష్ణా జిల్లా తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి కూడా పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. రక్షణ నిధి పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్‌తో చర్చలు జరిపినా ఫలితం లేకుండాపోయింది. ఈ క్రమంలోనే ఆయన వైసీపీని వీడే యోచనలో ఉన్నట్లు సమాచారం. రక్షణనిధి కూడా సంక్రాంతి పండగ లోపే పార్టీకి, పదవికి రాజీనామా చేయడం గ్యారంటీగా చెప్తున్నారు.సొంతపార్టీ నేతల రాజీనామాలు వైసీపీని చిక్కుల్లోకి నెడుతున్నాయి. ముందుగా వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. అదే దారిలో అదే జిల్లాకు చెందిన మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కూడా పసుపుకండువా కప్పుకున్నారు. ఇక మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే రాజీనామా చేసిన సంగతి విదితమే. ఇప్పుడు పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి, తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఇలా పార్టీని వీడే వారి జాబితా రోజు రోజుకూ పెరుగుతోంది. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, పి. గన్నవరం ఎమ్మెల్యే చిట్టిబాబు, పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్రప్రసాద్, దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్ లు కూడా అదే దారిలో నడిచేందుకు రెడీ అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరందరికీ కూడా జగన్ నియోజకవర్గం మార్చడమో, లేదా ఈ సారికి పార్టీ టికెట్ లేదనో చెప్పడమే వీరి ఆగ్రహానికి, అసంతృప్తికీ కారణమని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. ఆ కారణంగానే ఇప్పటికే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న వీరు.. నేడో రేపో పార్టీకి రాజీనామా చేసేసినా ఆశ్చర్యం లేదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదే విధంగా రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా పార్టీని వీడి అవకాశం ఉందని చెబుతున్నారు.జగన్ ఏకస్వామ్య, ఏకపక్ష నిర్ణయాల కారణంగానే పార్టీలో వలసల జోరు పెరిగిందని పార్టీ నేతలే చెబుతున్నారు. అంతా నా ఇష్టం.. అంతా నా ఇష్టం.. ఎడాపెడా ఏం చేసినా అడిగేదెవడ్రా నా ఇష్టం అన్నట్లుగా పార్టీలో నన్నడిగేవాడెవరు అన్న తలబిరుసుతో జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆయననే కాకుండా పార్టీని కూడా ముంచేస్తున్నాయని పార్టీ వర్గాలలోనే పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. జగన్ రెడ్డి మొండి వైఖరి కారణంగానే రాజకీయంగా వైసీపీ పతనం దిశగా వేగంగా అడుగులు వేస్తోందన్న అభిప్రాయం పరిశీలకుల నుంచే కాకుండా పార్టీ వర్గాల నుంచి కూడా వ్యక్తం అవుతోంది. సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తున్నాను కనుక ప్రజలు తనకే ఓటేస్తారని, తానెవరిని చూపిస్తే వాళ్లనే గెలిపిస్తారన్న భ్రమలో జగన్.. సర్వేల పేరిట అభ్యర్థులను మార్చేస్తే గెలిచేస్తాననీ, మళ్లీ అధికారం చేపడతాననీ కలలు కంటున్నారు. అయితే ఇది జరిగే పని కాదని, ఈసారి ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయిపోయారనీ పార్టీ నేతలే అంటున్నారు. జగన్ తీరు మార్చుకోవాలని అనేక సందర్భాల్లో ఆయనకు చెప్పేందుకు ఎంత ప్రయత్నించినా వినిపించుకోలేదని అంటున్నారు. అందుకే మా దారి మేం చూసుకుంటున్నామంటూ జగన్ పార్టీకి, జగన్ కు గుడ్ బై చెప్పేస్తున్నారు.

# పండగవేళ పలు కుటుంబాల్లో విషాదం

## పతంగులు ఎగరవేస్తూ 9మంది మృతి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : సంక్రాంతి పండగ పలువురి కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఎంతో ఉత్సాహంతో గాలిపటాలు ఎగురవేసిన పలువురు యువకులు, చిన్నారులు అనుకోకుండా మృత్యువు బారిన పడ్డారు. కొందరు గాలిపటాలు విద్యుత్ తీగలకు ఇరుక్కోవడంతో వాటిని తీస్తుండగా విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాలిపటాలు ఎగురవేస్తూ భవనాల పైనుంచి పడి మృతి చెందారు. దీంతో తెలంగాణ గాలిపటాల కారణంగా ఇప్పటి వరకు 9 మంది మృతి చెందారు. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్‌లో పతంగులు ఎగురవేస్తూ ఓ యువకుడు బలి అయ్యాడు. అలాగే యాప్రాల్‌లోనే గాలిపటం ఎగురవేస్తూ భువన్ సాయి అనే బాలుడు నాలుగవ అంతస్తు పైనుంచి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇటు మధురానగర్‌లోనూ విషాదం చోటు చేసుకుంది. పతంగులు ఎగురవేస్తూ చౌహన్ దేవ్ (23) అనే యువకుడు మృతి చెందాడు. మధురానగర్ రహ్మత్‌నగర్‌లోని ఐదంతస్తుల భవనం పైనుంచి పడిపోవడంతో చౌహన్ దేవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే చౌహాన్ మృతిపై తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చౌహాన్ స్నేహితులపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలా సంక్రాంతి పండుగ వేళ హైదరాబాద్ నగరంలో వరుస విషాదాలు ఆయా కుటుంబాలను కలచివేశాయి. ఇప్పటివరకు గాలిపటాలు ఎగురవేస్తూ 9మంది మృతి చెందారు. రహ్మత్‌నగర్‌లో స్నేహితులతో కలిసి గాలిపటాలు ఎగరవేయడానికి వెళ్లిన కపిల్ దేవ్ (23) అనే యువకుడు ఐదంతస్తుల భవనంపై నుంచి ప్రమాదశాత్తూ కిందపడి మృతి చెందాడు. అతడి మృతిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగురు స్నేహితుల ప్రమేయంపై అనుమానంతో కుటుంబ సభ్యులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా మంగళవారం ఒక్క రోజే ఇద్దరు మృతి చెందారు.

## అధికారుల సంఘం పదవికి అధ్యక్ష పదవికి నామినేషన్

కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి : ఆర్జీ-3,ఏపీఏ డివిజన్ అధికారుల సంఘం (సీఎంఓఏ) అధ్యక్ష పదవికి ఆర్జీ-3 ఎస్.ఓ. టూ జీఎం గుంజపడుగు రఘుపతి మంగళవారం నామినేషన్ వేశారు. సింగరేణిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా,ఈయన తన నామినేషన్ పత్రాన్ని జీఎం నరేంద్ర సుధాకర్ రావు కు అందించారు. ఈ కార్యక్రమంలో ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్, ఐఈడీ డీజీఎం కాలేపు చంద్రశేఖర్, ఆర్జీ-3 సర్వే డీజీఎం జైలుబుద్దీన్,సీహెచ్ పీ డీజీఎం కాశీ విశ్వేశ్వరరావు ఉన్నారు.

# బిజెపితో అంటకాగే పార్టీలకు దూరం

## ఎట్టి పరిస్థితుల్లోనూ వాటితో కలసి పనిచేయం

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు స్పష్టీకరణ

ఒంగోలు, యదార్థవాది ప్రతినిధి : బీజేపీకి మద్దతు ఇచ్చే పార్టీలతో మాకు పొత్తు ఉండదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. దేశంలో రాష్ట్రంలో సిపిఎం ఇదే విధానంతో ముందుకు సాగుతోందని అన్నారు. దేశ వ్యాప్తంగా మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన ప్రకాశంలో మీడియాతో మాట్లాడుతూ మతం పేరుతో దేశాన్ని చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఇతర పార్టీలతో సంప్రదింపులు జరిపి పొత్తులపై నిర్ణయం తీసుకుంటామన్నారు. 36 రోజులుగా అంగన్‌వాడీ ల సమ్మె కొనసాగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. అంగన్‌వాడీ సిబ్బంది పట్ల ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తిస్తోందని ఆరోపించారు. 2023లో మూడు నెలల పాటూ పాలు, గుడ్లు ప్రభుత్వం సరఫరా చేయలేదని, ఆ రోజు ప్రభుత్వానికి ఎస్మా గుర్తుకు రాలేదా?... ప్రభుత్వంపై ఎస్మా పెట్టాలి కదా అని అన్నారు. తెలంగాణా కంటే ఎక్కువ జీతం ఇస్తానని చెప్పి సీఎం జగన్ మాట తప్పారన్నారు. భూరక్ష చట్టం రైతులకు, పేద మధ్య తరగతి ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. భూరక్ష చట్టంపై న్యాయవాదులు చేస్తున్న ఆందోళనకు సీపీఎం మద్దతు ఉంటుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.



బీజింగ్ : ప్రస్తుతం ప్రపంచమంతా డిజిటల్ యుగం నడుస్తోంది. ప్రతి ఒక్కరూ వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ పరికరాలకు ఛార్జింగ్ అనేది కీలక అంశంగా మారింది. సరిపోయినంత ఛార్జింగ్ లేకపోతే ఆ ఎలక్ట్రానిక్ డివైజ్ పని చేయదు. ఈ క్రమంలో ఛార్జింగ్ నిర్వహణ అవసరం లేకుండా, అధిక శక్తిని విడుదల చేసే బ్యాటరీలను తయారు చేసేందుకు దిగ్గజ కంపెనీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయితే ఎటువంటి ఛార్జింగ్ అవసరం లేకుండా.. 50 ఏండ్ల పాటు శక్తిని ఉత్పత్తి చేసే అణుధార్మికత బ్యాటరీని చైనాకు చెందిన ఓ కంపెనీ తయారు చేస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలను కొనసాగుతున్నాయి. అణుశక్తిని అత్యంత సూక్ష్మీకరణ చేసి అభివృద్ధి చేసిన ఈ తరహా బ్యాటరీ ప్రపంచంలోనే మొదటిదని బీటావోల్ట్ వెల్లడించింది. ఇది ప్రస్తుతం పరీక్షల దశలో ఉందని తెలిపింది. ఇక బ్యాటరీలో నుంచి వచ్చే రేడియేషన్ మానవ శరీరానికి ఎలాంటి హాని కలిగించదని స్పష్టం చేసింది. పరీక్షల అనంతరం దీన్ని భారీ స్థాయిలో ఉత్పత్తి చేసేందుకు బీటావోల్ట్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ బ్యాటరీ ఒక లేయర్‌ను కలిగి ఉంటుందని, ఇది ఆకస్మిక శక్తి కారణంగా సంభవించే మంటలను, పేలుడును నిరోధిస్తుందని బీటావోల్ట్ తెలిపింది. మైనస్ 60 డిగ్రీల సెల్సియస్ నుండి 120 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్న ఉష్ణోగ్రతలలో బ్యాటరీ పని చేయగలదని బీటావోల్ట్ పేర్కొంది.

# అభ్యర్థులా... సమన్వయ కర్తలా....

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి :** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత సీఎం జగన్ వచ్చే ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేయాల్సిన వారి జాబితాలను విడుదల చేస్తున్నారు. ఇప్పటికి మూడు జాబితాలు విడుదల చేశారు. అయి?త విడుదల చేస్తున్న జాబితాలన్నీ పూర్తిగా మార్పు, చేర్పులకు సంబంధించినవే. జాబితాలో చోటు లేని వారు ఇప్పటికైతే సేఫ్‌గా ఉంటున్నారు. ముందు ముందు కసరత్తులో వారి పేర్లు ఉంటాయా ఉండవా అన్నది స్పష్టత రావాల్సి ఉంది. అయితే మార్పు చేర్పుల్లో సీట్లు కోల్పోయిన వారు.. సీట్ల మార్పిడికి గురైన వారిలో అసంతృప్త వాదులు ఇవి సమన్వయకర్తల నియామకం మాత్రమే అని.. అభ్యర్థులు కాదని తేల్చి చెబుతున్నారు. రెండు నెలల్లో ఏమైనా జరగొచ్చినా బీఫాం మాకే తప్పక వస్తుందని వారు దీమాగా ఉన్నారు. పిఠాపురం వైసీపీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ కు టిక్కెట్లు నిరాకరించారు. వారి నియోజకవర్గాల్లో వేరే నేతలను సమన్వయకర్తలుగా ప్రకటించారు. అయితే వారు కంగారు పడటం లేదు. బలప్రదర్శన చేసేందుకు సిద్ధపడుతున్నారు. పార్టీ బలమే కాదని. తమ బలం కూడా ఉందని.. తమని కాదంటే పార్టీ గెలవదనే సంకేతాలు పంపేందుకు ప్రయత్నిస్తున్నారు. అనుచరులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో సమన్వయకర్తలుగా పేరు లేకపోయినా టిక్కెట్లు తమకే వస్తాయని వారు అనుచరులకు చెబుతున్నారు. కంగారు పడాల్సిన పని లేదని అంటున్నారు. తాజాగా కర్నూలు ఎంపీ సమన్వయకర్తగా నియమితులైన మంత్రి జయరామ్ కూడా తన అనుచరులకు అదే చెబుతున్నారు. ఆలూరు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి తీరుతానని కార్యకర్తలు కంగారు పడాల్సిన పని లేదంటున్నారు. చివరికి నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత కూడా అభ్యర్థులను మార్చిన ఘటనలు ఉన్నాయంటున్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోనే పాతుకుపోయి ఉంటారు. కొత్త నియోజకవర్గానికి వెళ్లాలంటే చాలా మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాలి. అక్కడ ఉండే క్యాడర్ ను తమ దారిలో నడిపించుకోవాలంటే వారి ఆశల్ని అంచనాల్ని అందుకోవాల్సి ఉంటుంది. అదేమంత చిన్న విషయం కాదు. వైఎస్‌ఆర్‌సీపీ ద్వితీయ శ్రేణి నాయకత్వం తమ పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా ఏమీ ఒరగలేదన్న అభిప్రాయంలో ఉన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో ఎంతోకొంత వెనుకేసుకోవాలన్న ఆలోచనలో ఉన్నారు. ఇది కొత్త ఇంచార్జులక అవగతమవతోంది. అదే సమయంలో తమ నియోజకవర్గంలో పెంచుకున్న పట్టు, క్యాడర్ ను.. కొత్త నేతకు ధారదత్తం చేయడానికి సిద్ధంగా ఉండరు. అందుకే నియోజకవర్గం నుంచి వెళ్లేదమీ ఉండదని.. ఇంకా రెండు నెలలకు పైగా సమయం ఉన్నందున కంగారు పడాల్సిందేమీ లేదని అంటున్నారు. తాము ఉన్న నియోజకవర్గం నుంచే పోటీ చేస్తామని చెబుతున్నారు. తాము సహకరించకపోతే పార్టీ గెలవదన్న విషయాన్ని హైకమాండ్ కు బలంగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారువైఎస్‌ఆర్‌సీపీ హైకమాండ్ కూడా వీరందర్నీ నియోజకవర్గ సమన్వయకర్తలుగానే చెబుతోంది. అభ్యర్థులుగా చెప్పడం లేదు. కానీ సమన్వయకర్తల్ని అభ్యర్థులుగానే ట్రీట్ చేస్తోంది. వారు ప్రజల్లోకి వెళ్లాలని .. గడప గడపకూ తిరగాలని చెబుతోంది. నియోజకవర్గాల మార్పు పొందిన వారంతా అదేపనిలో ఉన్నారు. తమకు ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేయడం ఇష్టం లేని వారు మాత్రం ఆలోచిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో క్యాడర్ సహకరించని చోట... ఇంకా సర్దుబాట్లకు ప్రయత్నిస్తున్నారు. అయితే హైకమాండ్ ఆలోచనల ప్రకారం చూస్తే వీరంతా అభ్యర్థులుగా ఉండే అవకాశమే లేదని.. మార్పు చేర్పులు ఉంటాయని కూడా అంచనా వేస్తున్నరు.వైఎస్‌ఆర్‌సీపీ మూడు జాబితాలు చూసిన వారికి వీరంతా నిజంగా అభ్యర్థులు అవుతారా అన్నసందేహం వచ్చింది. ఎందుకంటే కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఊహించని విధంగా ఉన్నారు. వారు ఆయా నియోజకవర్గాల్లో తట్టుకోగలరా అన్న ప్రశ్న కూడా వస్తోంది. అయితే అలాంటి వారు ఇవాళ కాకపోతే రేపైనా హైకమాండ్ తెలుసుకుంటుందని ఎన్నికల సమయానికి పరిస్థితిని తెలుసుకుని.. అభ్యర్తుల్లో మార్పు చేర్పులు చేస్తుందని నమ్ముతున్నారు. హైకమాండ్ ది కూడా అదే ఆలోచన. ఎన్నికల ముందు వరకూ.. పరిస్థితిని అంచనా వేసిన తర్వాతనే అభ్యర్థులను ఫైనల్ చేసే అవకాశం ఉంది. ఇప్పుడు ప్రకటించిన మూడు జాబితాల్లోని వారిలో కనీసం 30 శాతం మందికి మార్పు చేర్పులు ఉంటాయని ఎక్కువ మంది నమ్ముతున్నారు. నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో పట్టు సాధించిన వారు కాకుండా.. ఇతర నియోజకవర్గాల్లో ఏ పార్టీ తరపున అభ్యర్థులూ ఫైనల్ కారు.దానికి సాక్ష్యం కేశినేని నానినే. పార్టీలో చేరకుండానే ఆయన వైసీపీ సమన్వయకర్త అయ్యారు. వచ్చే ఎన్నికల్లోపు ఇలాంటి విచిత్రాలు చాలా చోటు చేసుకోవచ్చు

సందర్భంగా ప్రజలు భారీ సంఖ్యలో తమ సొంతూళ్లకు తరలివెళ్లారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు కూడా వెళ్లిపోయారు. ప్రజలు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు టీఎస్ ఆర్టీసీ బస్సులను వినియోగించుకున్నారు. 13వ తేదీన 52.78 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. దీంతో ఆర్టీసీకి ఆ ఒక్కరోజే రికార్డు స్థాయిలో రూ. 12 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మరో వైపు మహిళలకు జారీ చేసే జీరో టికెట్లు 9 కోట్లు దాటినట్లు తెలిపారు. ఈ నెల 11న 28 లక్షల మంది, 12న 28 లక్షల మంది, 13న 31 లక్షల మంది ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. పండుగ సమయంలో ప్రయాణించే మహిళల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంటుందని ముందే గ్రహించిన ఆర్టీసీ.. అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేసింది. ముందుగా 4,484 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని భావించింది. కానీ ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఈ నెల 11, 12, 13 తేదీల్లోనే 4,400 ప్రత్యేక బస్సులను నడిపినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తంగా 6,261 ప్రత్యేక బస్సులను నడిపినట్లు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రయాణికుల్ని వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు అధికారులు స్పష్టం చేశారు. నష్టాలతో నడుస్తున్న ఆర్టీసీకి సంక్రాంతి పండుగ సీజన్ లాభాలను తెచ్చిపెట్టింది. ఉన్నత చదువులు, ఉద్యోగాల రీత్యా హైదరాబాద్ స్థిరపడిన పలువురు పండుగ సందర్భంగా తమ స్వస్థలాలకు తరలి రావడంతో ఆదాయం భారీగా సమకూరిందని సమాచారం. విద్యా సంస్థలకు సెలవులు బాగా కలసి వచ్చింది. సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు ఆదిలాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆదిలాబాద్, ఉట్నూర్, నిర్మల్, భైంసా, ఆసిఫాబాద్, మంచిర్యాల డిపోల నుంచి రెగ్యులర్ నడిపే బస్సులతో పాటు అదనపు సర్వీసులను నడిపారు. రెగ్యులర్ నడిచే బస్సులతో పాటు అదనంగా ఏర్పాటు చేసిన బస్సులతో సౌకర్యం కల్పించారు. దీంతో ఆర్టీసీకి సంక్రాంతి పండుగ రోజుల్లో భారీగా ఆదాయం సమకూరింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఆరు డిపోల నుంచి హైదరాబాద్ నుంచి ప్రతి రోజూ నడిచే బస్సులతో పాటు అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ ముగిసిన అనంతరం 16తేదీ మంగళవారం నుంచి 20తేదీ వరకు ప్రయాణికు లను హైదరాబాద్ చేరవేసేందుకు కూడా అదనపు సర్వీసులను నడుపుతున్నారు. హైదరాబాద్ నుంచి వివిధ జిల్లాలకు బస్సులు నడుస్తాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అప్పటికప్పుడు అదనపు బస్సులు నడిపారు. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ జిల్లాలకు వెళ్లేందుకు కూడా ప్రత్యేక బస్సులు వేశారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించారు. ఆర్టీసీ బస్ స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడు తుండడంతో సంక్రాంతి పండుగ రోజుల్లో అధికంగా ఆదాయం సమకూరిందని సమాచారం. సంక్రాంతి పండుగ సీజన్ దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఛార్జీలను అమాంతం పెంచారు. ఆర్టీసీ సంస్థకు వస్తున్న నష్టాలను దృష్టిలో ఉంచుకొని అదనపు బస్సులకు ఛార్జీలు పెంచకుండా ఆదాయాన్ని రాబట్టుకున్నారు. ప్రైవేట్ సంస్థలకు భారీగా ఆదాయం సమకూర్చింది.

# శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

## రెండురోజులు భారీగా తరలివచ్చిన నగరవాసులు

## ఆక్టుటకున్న బసవన్నలు, హరిదాసుల సంకీర్తనలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : పల్లె సొగసులు... ప్రకృతి అందాలతో నగర ప్రజలకు ఓ గ్రామీణ ప్రాంతంగా ఆకట్టుకుంటున్న శిల్పారామంలో సంక్రాంతి సందడి నగరవాసులను ఆకట్టుకుంది. పల్లెలకు వెళ్లలేకపోయిన పట్టణవాసులు సంక్రాంతి వేడుకలను ఇక్కడ ఆస్వాదించారు. భోగిమంటలు, రంగురంగుల రంగవల్లికలతో శిల్పారామం స్వాగతం పలుకింది. బసవన్నల నృత్యాలు, హరిదాసుల సంకీర్తనలతో సందడి సందడిగా మారింది. సోమ,మంగళవారాల్లో శిల్పారామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శిల్పారామం లో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాత్రి వరకు గంగిరెద్దు విన్యాసాలు హైలెట్‌గా నిలిచాయి., ఓ పక్క నగర వాసులు పల్లెటూర్లకు బయల్దేరి వెళ్లారు. దీంతో నగరంలో ఉన్న ప్రలకు శిల్పారామం సంక్రాంతి సంబరాలను చేరువ చేసింది. నగరంలో ఉండే తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడేందుకు శిల్పారామం సొసైటీ వారు పల్లెవాతావరణం తలపించేలా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రకృతి పర్యావరణ, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన శిల్పారామంలో ఉదయం 11గంటల నుంచి గంగిరెద్దుల నృత్యాలు, హరిదాసుల సంకీర్తనలు, బుడగ దేవర నృత్యాలు, బుడబుక్కల వేషధారణలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మెదక్, రంగారెడ్డి జిల్లాల కళాకారులు గంగిరెద్దులతో పలు విన్యాసాలు చేయించి సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. సంక్రాంతి ముగ్గులు అందరి మనస్సులు దోచుకున్నాయి. భారీగా పిల్లా పాపలతో తరలిచ్చిన ప్రజలు ఎంజాయ్ చేశారు. నగరం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులతో శిల్పారామం కిటకిటలాడింది. శనివారం భోగి, ఆదివారం సంక్రాంతి సందర్భంగా పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో సైబర్‌టవర్ నుంచి హైటెక్స్ కమాన్ వరకు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్కు చేశారు. దీంతో శిల్పారామంలో ఎక్కడిక్కడే వాహనాలు రోడ్లపై నిలిచిపోవడంతో ఇబ్బందులు పడ్డారు. హైటెక్ సిటీలోని శిల్పారామానికి జనాలు క్యూ కట్టారు. శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో ప్రజలు భారీగా తరలివచ్చారు. పల్లె వాతావరణంతో అక్కడ సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గంగిరెద్దులు విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి. పండగ ప్రత్యేకతలు పిల్లలకు తెలిసేలా కార్యక్రమాలు రూపొందించారు. వీటిని చూసేందుకు జనం భారీగా తరలివస్తున్నారు. దీంతో శిల్పారామానికి వచ్చే రహదారులన్నీ ట్రాఫిక్ జామ్ అయ్యాయి. శిల్పారామానికి వచ్చి వెళ్లే రూట్లలో కిలో మీటరు కొద్దీ వాహనాలు నిలిచిపోవడంతో జనాలు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలతోపాటు హైదరాబాద్ నగరంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా కొనసాగాయి. సంక్రాంతి సంబురాల్లో భాగంగా శిల్పారామంలో గంగిరెద్దుల విన్యాసాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కూచిపూడి, భరతనాట్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాస్ కీర్తనలతో నగరంలోని శిల్పారామం మార్మోగిపోయింది. సంక్రాంతి వేడుకల్లో పాల్గొని.. సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో శిల్పారామానికి తరలివచ్చారు. వినీలాకాశంలో రివ్వున ఎగిరే పతంగులు గల్లీల్లోనూ ఎగిరాయి.

## 39 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసలుబాటు

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి :** సంక్రాంతి పండుగ వేళ ఉద్యోగ నోటిఫికేషన్ వెలువడింది. హైకోర్టులో ఉద్యోగాల భర్తీకి ఏపీ సర్కార్ నోటిఫికేషన్ జారీ చేసింది. స్టేట్ జ్యుడీషియల్ సర్వీసెస్‌లో భాగంగా జూనియర్ డివిజన్ బెంచ్‌కు సంబంధించిన 39 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 31 నుంచి ఆ÷-లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇందులో 32 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ప్రాతిపదికన భర్తీ చేయగా.. మిగిలిన 7 పోస్టులను ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో నియామకాలు జరుగుతాయి. ఇక అర్హతల విషయానికొస్తే.. లా విద్యలో డిగ్రీ పట్టా పొంది ఉండాలి. వయసు 35 ఏళ్లకు మించకూడదు. రిజర్వేషన్ క్యాటగిరీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్ల మినహాయింపు ఉంటుంది. అలాగే దివ్యాంగులకు వయోపరిమితిలో పదేళ్ల మినహాయింపు ఉంటుంది. అప్లికేషన్ పూర్తిగా ఆన్‌లైన్లో మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది. జనరల్ క్యాటగిరీ అభ్యర్థులు దరఖాస్తుకు రూ. 1500 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అదే రిజర్వేషన్ క్యాటగిరీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు రూ. 750 చెల్లించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తుకు గడువు జనవరి 31 నుంచి మార్చి 1 వరకూ ఉంటుంది. ఈ ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి ఎంపిక పక్రియ స్క్రీనింగ్ టెస్ట్, రాత పరీక్ష, వైవా, వాయిస్ టెస్ట్ ఇలా వివిధ దశల్లో నిర్వహిస్తారు. వీటన్నింటిలో మంచి ప్రతిభ కనబరిచిన వారితో తుది జాబితాను విడుదల చేసి నియమిస్తారు. కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష ఏప్రిల్ 13న ఉంటుంది. స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారికి మూడు పేపర్ల రాత పరీక్ష ఉంటుంది. ప్రతి పేపర్‌కు వంద మార్కులు చొప్పున ప్రశ్నా పత్రం రూపొందిస్తారు. ఒక్కొక్క పేపర్ రాయడానికి 3 గంటల సమయం ఉంటుంది. పరీక్ష కేంద్రాలు గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖలో ఉంటాయి. ఈ పరీక్షలకు సంబంధించిన అభ్యంతరాలను ఏప్రిల్ 18 న స్వీకరిస్తారు.

# పేరు మారిస్తే.... రాత మారుతుందా..




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : బీఆర్ఎస్ పేరును మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చాలన్న ప్రతిపాదన వచ్చేసింది. ఆ పార్టీ సీనియర్ నేత కడియం శ్రీహరి పార్టీ వేదికపైనే దీని గురించి ప్రస్తావించారు. అందుకే ఈ అంశంపై చర్చ ప్రారంభించారు. నిజానికి తెలంగాణ అనే పదమే కేసీఆర్‌కు బలం. అయినా కేసీఆర్ రిస్క్ చేసుకుని పేరులో నుంచి తెలంగాణ తీసేసి భారత రాష్ట్ర సమితిగా పార్టీని మార్చారు. అనుభవమైతే కానీ తత్వం బోధపడదన్నట్లుగా ఓటమి తర్వాత తాము చేసిన తప్పేమిటో తెలిసి వచ్చినట్లయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. భారత రాష్ట్ర సమితి పార్టీ పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చాలన్న డిమాండ్లు ఆ పార్టీలో వినిపించడం ప్రారంభించాయి. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలని భావించి తెలంగాణ రాష్ట్ర సమితి ని భారత్ రాష్ట్ర సమితి గా మార్చారు కేసీఆర్. అయితే తెలంగాణ అస్థిత్వాన్ని కోల్పోయినట్లుగా అయింది. అలా పేరు మార్చినప్పుడే.. చాలా మంది తెలంగాణతో ఇక బీఆర్ఎస్‌కు సంబంధంలేదని ప్రచారం చేశారు. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్ తిరిగి టీఆర్ఎస్‌గా మార్చాలనే ప్రతిపాదనలు వస్తున్నాయి. బీఆర్ఎస్ పేరుతో ఎన్నికలకు వెళ్లి ఓడిపోయామని.. పార్టీ తిరిగి పూర్వపేరుకు వెళ్లడం ద్వారా ప్రజలకు తిరిగి దగ్గరవ్వాలని భావిస్తోంది. తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరులో ఓ ఎమోషన్ ఉంది. అది తెలంగాణ ప్రజలకు మాత్రమే తెలుసు. తెలంగాణ వాదం నరనరాన నింపుకున్న వారికి మాత్రమే అనుభవమవుతుంది. ప్రతి రాజకీయ పార్టీలు కొంత ఓటు బ్యాంక్ ఉంటుంది. చాలా పార్టీలకు కులం.. బీజేపీకి మతం వంటివి ఓటు బ్యాంకులు. కానీ టీఆర్ఎస్‌కు ఓటు బ్యాంక్ తెలంగాణ వాదం. కుల, మతాలకు అతీతంగా తెలంగాణ వాదమో ఓటు బ్యాంక్. ఓ రకంగా ఈ సెంటిమెంటే బీఆర్ఎస్‌కు కవచ కుండలాలు కానీ.. కేసీఆర్ ఏం ఆలోచించారో కానీ.. జాతీయ నాయకుడు అయిపోవాలన్న ఉద్దేశంతో ఆ సెంటిమెంట్‌ను వదిలేసుకున్నారు. కారణం అది అయినా కాకపోయినా పరాజయం ఎదురైంది. అసలు పేరు మార్పు లక్ష్యం మాత్రం పూర్తిగా పక్కకుపోయింది. ఇప్పుడు బీఆర్ఎస్ పేరుతో ఇతర రాష్ట్రాల్లో పోటీ చేయలేని దుస్థితి. తెలంగాణ వాయిస్‌ను మాత్రమే పార్లమెంట్‌లో వినిపిస్తామని బీఆర్ఎస్‌కే ఓటేయాలని అడగాలని విధానంగా పెట్టుకున్నారు కాబట్టి ఇతర రాష్ట్రాల్లో పోటీ ఆలోచన కూడా ఉండదు. గతంలో మహారాష్ట్ర, తెలంగాణలో కలిసి యాభై లోక్ సభ సీట్లు గెలిస్తే కేంద్రంలో చక్రం తిప్పవచ్చని కేసీఆర్, కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పుడు .. మహారాష్ట్ర వైపు చూసేందుకు కూడా తీరిక ఉండటం లేదు. అలా చూస్తే తెలంగాణలో ఉన్న బేస్ కూడా మిస్ అయిపోయే ప్రమాదం ఏర్పడింది. దీన్ని గుర్తించిన సీనియర్ నేతలు.. పేరు మార్పు ప్రతిపాదనను హైకమాండ్ ముందు పెట్టారు. పార్టీలో తెలంగాణను తీసేసి భారత్‌ను చేర్చడం వల్ల బీఆర్ఎస్ తమది కాదన్న భావన ప్రజల్లోకి వెళ్లిందని.. ప్రజలు అలా భావించి దూరమై ఉంటారని భావిస్తున్నారు. వారిని తిరిగి ఆకర్షించాలంటే పార్టీ పేరును మార్చడం తప్ప మరోమార్గం లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. అంతేకాదు, ఎక్కువమంది కార్యకర్తలు కూడా అదే అభిప్రాయపడుతున్నట్టు నేతలు చెబుతున్నారు. ఈ పేరు మార్పు అంశంపై కేటీఆర్, హరీష్ రావు ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. కానీ పలువురు క్యాడర్ మాత్రం మద్దతు తెలుపుతున్నారు. కానీ ఇప్పుడు మళ్లీ పార్టీ మార్చడం సాధ్యమేనా అన్న అంశంపై కూడా చర్చ జరుగుతోంది. సాంకేతికంగా పేరు మార్చడానికి పెద్ద ఇబ్బందేం ఉండదని.. తీర్మానం చేసి పంపితే.. ఎన్నికల సంఘం ప్రాసెస్ ప్రకారం నిర్ణయం తీసుకుంటుంది కానీ ఇలా చేయడం వల్ల నిలకడ లేని రాజకీయ విధానంపై ప్రజల్లో ఎక్కువగా చర్చ జరుగుతుందని అది ఇంకా మైనస్ అవుతుందన్న అభిప్రాయంతో కొంత మంది ఉన్నారు. భారత రాష్ట్ర సమితి అనే పేరు ఎక్కువగా ప్రచారం జరగకుండా చూసుకున్నా ప్రయోజనం ఉండటం లేదని.. కేసీఆర్ జాతీయ రాజకీయాలకు వెళ్తారని ఎక్కువ మంది భావించడంతోనే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికిప్పుడు బీఆర్ఎస్ పేరును టీఆర్ఎస్ గా మార్చకపోయినా తర్వాత జరిగే పరిణామాలను బట్టి.. రెండు, మూడేళ్ల తర్వాత కేసీఆర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పరిస్థితుల్ని అంచనా వేసి.. మళ్లీ తెలంగాణ వాదంతో కేసీఆర్ తనదైన మార్క్ చూపిస్తే పాత బలాన్ని.. నిరూపించుకోవచ్చని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.



లక్నో, : అయోధ్యలో ఈ నెల 22న రామ మందిర ప్రారంభోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా రామ మందిరం ప్రారంభం కానుంది. బాలరాముడిని ఆయన చేతుల మీదుగా ప్రతిష్టించనున్నారు. ఈ వేడుకకు ముందు దాదాపు 11 రోజులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టనుంది. ఈ ఉత్సవంలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది తరలి రానున్నారు. వేలాది మంది సాధువులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రామ మందిరాన్ని నిర్మించిన కూలీల కుటుంబ సభ్యులకూ ఆహ్వానం అందింది. దాదాపు 11 వేల మంది ప్రముఖులు ఈ వేడుకకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రామతీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాట్లు చేస్తోంది.

రామ మందిర వేడుక నేపథ్యంలో ఈ నెల 22న పలు రాష్ట్రాలు 'డ్రై డే'గా ప్రకటించాయి. ఆ రోజున అయోధ్యతో సహా రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలను మూసివేయాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. అలాగే, మాంసం దుకాణాలు సైతం మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రత్యేక కార్యక్రమం నేపథ్యంలో ఆ రోజున రాష్ట్రంలో అన్ని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదే బాటలో ఛత్తీస్ గఢ్, అసోం సైతం ఆ రోజును విష్ణు దేవ్ సాయ్ తెలిపారు. అలాగే, అయోధ్యకు 300 మెట్రిక్ టన్నుల సువాసన గల బియ్యాన్ని పంపనున్నట్లు చెప్పారు. ఆ రోజున అస్సాంలో సైతం మద్యం దుకాణాలు మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జయంత్ మల్లా వెల్లడించారు. అటు, రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాల్లోనే ఆంక్షలు విధించారు. జైపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హెరిటేజ్ ఏరియాల్లో 22న మాంసం దుకాణాలు మూసివేయనున్నారు.'డ్రై డే' అంటే మద్యం పానీయాల అమ్మకాలకు అనుమతించని రోజు అని అర్థం. ఆ రోజున మద్యం దుకాణాలు సహా పబ్బులు, రెస్టారెంట్లలోనూ మద్యం విక్రయాలకు అనుమతించరు. జనవరి 22న జాతీయ పండుగలా జరుపుకొంటామని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే ప్రకటించారు. న్యూయార్క్ లోని ఐకానిక్ టైమ్ స్క్వేర్ నుంచి రామ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వేలాది దేవాలయాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ భారతీయ రాయబార కార్యాలయాలు, కాన్సులేట్స్ ల్లోనూ ప్రసారం చేయనున్నారు. ఈ నెల 15న అయోధ్యలో యజ్ఞ క్రతువులు ప్రారంభం కానున్నాయి. రాముడి విగ్రహాన్ని యాగశాల మండపంలోకి తీసుకొస్తారు. ఈ నెల 16న శ్రీరాముని విగ్రహానికి ప్రతిష్టాపన ఆచారాలు ప్రారంభం, 17న విగ్రహ ఊరేగింపు, 18న మండప ప్రవేశ పూజ, వాస్తు, వరుణ, గణేశ పూజలతో ప్రాణ ప్రతిష్ట పవిత్రోత్సవానికి శ్రీకారం

ఈ నెల 19న యజ్ఞ అగ్ని గుండం స్థాపన, 20న 81 కలశాలతో సెకన్ల మధ్య 84 సెకన్ల పాటు శుభ ఘడియల సమయంలో గర్భగుడిలో కేటాయించిన స్థలంలో రాముడి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారు. ఈ నెల 24 నుంచి అయోధ్య రాముడిని దర్శించుకునేందుకు భక్తులకు అనుమతించనున్నారు.ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు, ప్రత్యేక సందర్భాల్లో.. పండుగల సమయాల్లో దర్శన వేళల్లో మార్పులుంటాయని అయోధ్య రామ తీర్ధ క్షేత్ర ట్రస్ట్ వెల్లడించింది. అలాగే, ఉదయం 6 : 30 గంటలకు శృంగార్ హారతి, మధ్యాహ్నం 12 గంటలకు భోగ్ హారతి, సాయంత్రం 07:30 గంటకు సంధ్యా హారతి నిర్వహించనున్నట్లు తెలిపింది. భక్తులందరికీ రామ మందిరంలోకి ప్రవేశం ఉచితమే కానీ ప్రత్యేక దర్శనం చేసుకోవాలనుకునే భక్తులకు టిక్కెట్లు కూడా అందుబాటులో ఉంచనున్నారు. వీటిని ఆన్‌లైన్‌లో కొనుక్కోవచ్చు. టిక్కెట్ ధర ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.300 వరకు ఉంటుంది. రామ మందిరంలోనికి ప్రవేశించేటప్పుడు భక్తులు తప్పనిసరిగా డ్రెస్ కోడ్‌ను పాటించాలి. ఆలయంలోనికి ప్రవేశించే సమయంలో భక్తులు సంప్రదాయ బద్ధమైన దుస్తులు మాత్రమే ధరించాలి. పురుషులు ధోతీ, గంచా, కుర్తా-పైజామాను ధరించాల్సి ఉంటుంది. మహిళలు చీర లేదా సల్వార్ సూట్స్, పంజాబీ డ్రెస్ ధరించవచ్చు. జీన్స్ ప్యాంట్స్, షర్ట్స్, టాప్స్, షార్ట్స్ లేదా వెస్టర్న్ డ్రెస్సులను అస్సలు అనుమతించరు. భక్తులు తమ వెంట మొబైల్ ఫోన్లను తీసుకుని వెళ్లడం నిషేధం, పర్సులు, హ్యాండ్ బ్యాగులు, వాలెట్స్, ఇయర్ ఫోన్లు, హెడ్ ఫోన్లు, రిమోట్‌తో కూడిన కీ- చైన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను ఆలయంలోనికి తీసుకెళ్లకూడదు, గొడుగులు, బ్లాంకెట్లు, గురు పాదుకలను తీసుకెళ్లడంపైనా నిషేధం ఉంది.

ప్రజాప్రతినిధులుగా కొనసాగుతుంటే. మరి కొందరు వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోటీ చేయడానికి రెడీ అవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటికే సీఐ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లో కొనసాగుతున్నారు దొమ్మాటి సాంబయ్య. 20 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా ప్రజా ప్రతినిధిగా గెలవలేకపోయారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మరొకరు విశ్రాంత ఐపీఎస్ గా కే ఆర్ నాగరాజు గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాల్లోకి వచ్చి వర్ధన్నపేట ఎమ్మెల్యేగా గెలుపొందారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హైదరాబాదులో స్థిరపడ్డ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కృష్ణ ప్రసాద్ బీజేపీ నుంచి రాజకీయ అరంగేట్రం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాల్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జిగా పనిచేసిన కృష్ణ ప్రసాద్ వరంగల్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక మరో పోలీస్ అధికారి నాగరాజు. ఈయన డీఐజీ స్థాయి అధికారిగా సర్వీస్ లో ఉన్నారు. అయితే నాగరాజు రాజకీయాల్లో రావడానికి తన సర్వీసుకు రాజీనామా చేసినట్లు సమాచారం. ప్రభుత్వం ఆమోదించగానే రాజకీయ అరంగేట్రం చేయనున్నారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కే ఆర్ నాగరాజు అసెంబ్లీ కి వెళ్లగా మిగతా ముగ్గురు పార్లమెంట్లో అడుగుపెట్టడానికి గ్రౌండ్ వర్క్ సిద్ధం చేసుకుంటున్నారు.అయితే వీరంతా ఖాకీ యూనిఫాంలో ఉండి ఖద్దర్ వైపు మళ్లుతున్నారు. 30 సంవత్సరాలు, 20 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేసినవారే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలీస్ ఆఫీసర్లు ఎక్కువగా రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఖద్దర్ కు మించిన పవర్ మరొకటి లేదనుకొని ఖాకీ అధికారులు రాజకీయాల్లోకి రావడానికి మొగ్గు చూపుతున్నట్లుగా అర్థం అవుతోంది

# టీఆర్ఎసే కావాలంటున్న నేతలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : బీఆర్ఎస్ వర్సెస్ టీఆర్ఎస్‌గా మారింది గులాబీ పార్టీ పరిస్థితి. తెలంగాణ రాష్ట్ర సమితి పేరును.. భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చడంపై కార్యకర్యల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. పలువురు సీనియర్ నేతలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ నిర్ణయంపై.. బీఆర్ఎస్ అధినేత.. కేసీఆర్ ఎలా స్పందిస్తారనే విషయం ఇప్పుడు ఆసక్తి రేపుతోంది.తెలంగాణ రాష్ట్ర సమితిగా ఆవిర్భవించి రెండు దశాబ్దాలకు పైగా తెలంగాణలో తనదైన మార్క్ వేసుకున్న గులాబీ పార్టీకి.. బీఆర్ఎస్ పేరు పెద్దగా కలిసిరాలేదు. ఉద్యమ పార్టీగా ప్రజలకు చేరువై.. రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా ప్రజల మన్ననలు పొందింది. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు విజయం సాధించి రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించింది. రెండోసారి రాష్ట్రంలో టీఆర్ఎస్ పేరుతోనే అధికారంలోకి వచ్చినా జాతీయ రాజకీయాల్లో పాత్ర పోషించాలన్న అభిప్రాయంతో పార్టీ అధినేత కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ నిర్ణయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ వెల్లడించారు. పార్టీ కార్యవర్గం సంపూర్ణ మద్దతు తెలపడంతో పార్టీ పేరు భారత రాష్ట్ర సమితిగా మారింది.పార్టీ పేరు మార్చిన కేసిఆర్ జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టి.. పార్టీని విస్తరించే కార్యాచరణను అమలు చేశారు. మహారాష్ట్ర, ఢిల్లీలో పార్టీ కార్యాలయాలను మొదలుపెట్టారు. ఇదే సమయంలో పార్టీ క్యాడర్ నుంచి పేరు మార్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూ వచ్చాయి. టీఆర్ఎస్ పేరు మార్చడంతో.. తెలంగాణ ప్రజలకు పార్టీ దూరమైందన్న వాదనను కొంతమంది తెలంగాణ ఉద్యమకారులు తెరపైకి తెచ్చారు. పార్టీ పేరు మార్పు ప్రభావం ఎన్నికలలో ఉంటుందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. పార్టీ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలన్న లక్ష్యంగా అధినేత కేసిఆర్ నేతల అభ్యంతరాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. దాదాపు రెండేళ్ల పాటు జాతీయ రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని వివిధ రాష్ట్రాల్లో బీఆర్ఎస్ అధినేతగా కెసిఆర్ పార్టీ కార్యక్రమాలను నిర్వహించే యత్నం చేశారుఈలోపే అసెంబ్లీ ఎన్నికలు రావడంతో.. బీఆర్ఎస్‌గా తొలి ఎన్నికల్లో అధికార పార్టీకి రాష్ట్రంలో ఫలితాలు చేదు అనుభవాన్ని మిగిల్చాయి. ఎన్నికల ఫలితాలపై సమీక్షలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్‌కు ఈ సమీక్షల్లో పార్టీ పేరు మార్పు పైన కార్యకర్తలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిగా మళ్లీ పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ పార్టీ పెద్దలకు తమ అభిప్రాయాలను వినిపిస్తున్నారు. రాజకీయాల్లో సీనియర్‌గా ఉన్న కడియం శ్రీహరి లాంటి నేతలు కూడా తెలంగాణ రాష్ట్ర సమితి పేరు తెలంగాణ ప్రజలతో మమేకం అయిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు.వరుసగా నిర్వహిస్తున్న సమావేశాల్లో పేరు మార్చాలని డిమాండ్ పెరుగుతుండడంతో పార్టీ కూడా ఇప్పుడు పునరాలోచనలో పడిందన్న చర్చ గులాబీ నేతల్లో వినిపిస్తోంది. బీఆర్ఎస్ మళ్లీ టిఆర్ఎస్ గా మారుతుందా అన్న చర్చ కూడా తెరపైకి వస్తుంది. పార్టీ పేరును మార్చాలన్న డిమాండ్ పెద్ద ఎత్తున వస్తే పార్టీ అధినేత కేసిఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్న ఆసక్తి కూడా రాజకీయ వర్గాల్లో మొదలైంది. పార్లమెంట్ ఎన్నికల అనంతరమే ఇందుకు సంబంధించిన నిర్ణయం ఉండవచ్చని తెలుస్తోంది

## ముస్త్యాలలో తప్పిన పెను ప్రమాదం..

**గడ్డివాముకి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు..**
**బయందోళనకు గురైన ముస్త్యాల గ్రామస్థులు ..**
**సర్పంచ్ లావణ్య స్పందించిన తీరు అభినందనీయం**



కమాన్ పూర్‌యదార్థవాది ప్రతినిధి : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నిన్న రాత్రి పెను పెను ప్రమాదం తప్పింది వివరాల్లోకి వెళితే ముస్త్యాల మాజీ సర్పంచ్ నడిపెల్లి కళరానీ రాజేశ్వరరావుల గడ్డి వాముకు గుర్తు తెలియని వ్యక్తులు నిన్న రాత్రి 8 గంటల సమయంలో నిప్పు పెట్టి పారిపోయారు.అయితే గడ్డి వాము నివాస గృహాలకు అతి సమీపంలో ఉండటం తో గ్రామస్థులు బయందోళనకు గురైయ్యారు.జరిగిన ప్రమాదం గురించి తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య ఫైర్ స్టేషన్ కి సమచారం అందించగా ఫైర్ సిబ్బంది హుటాహుటిన చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొని రావడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది జరిగిన ప్రమాదం దృష్ట్యా మహిళ సర్పంచ్ స్పందించిన తీరును చూసి గ్రామస్థులు అబినందిచడం జరిగింది.అలాగే ప్రమాదం గురించి స్థానిక పోలీస్ స్టేషన్ కి సమచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి నిందితులను పట్టుకుంటామని చెప్పారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన పెద్దకొత్తపల్లి మండల ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



నాగర్ కర్నూల్, యదార్థవాది ప్రతినిధి : పెద్దకొత్తపల్లి మండలం పెద్ద కార్పాముల ప్రతి యేట ఎంతో అంగరంగ వైభావంగా నిర్వహించే రైతు సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న,ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ,రైతు సంబరాలు కార్యక్రమానికి విచ్చేసిన ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్ కి రైతు కమిటీ సభ్యులు శాలువా తో సన్మానించి ఘన స్వాగతం పలిక్యారు.అనంతరం కొబ్బరికాయ కొట్టి అలాగే బండలాగుడు పోటీలను ప్రారంభించారు.ఎంపీపీ తో పాటు పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓసి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ కాంట్రాక్టు కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు

పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి : ఓసి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ పీసీ పటేల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు వాల్వో డ్రైవర్స్ హెల్పర్స్ తో తెలంగాణ ఓబి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది వారికి రావాల్సిన హక్కులని మార్చిలో పెరగవలసిన జీతాల కొరకు ×లోకల్ కార్మికులకు80% ఉద్యోగ అవకాశం ఉద్యోగ భద్రత లాంటి వివిధ సమస్యల పైన చర్చించుకోవడం జరిగింది గత ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఓబి కార్మికులకు చెప్పిన మాటలు నెరవేర్చకపోవడంతో సింగరేణి వ్యాప్తంగా కోల్బెల్ట్ ప్రాంతంలో ఉన్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను.... ....గెలిపించుకున్న కార్మికులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దుద్దిల్ల శ్రీధర్ బాబు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మంచిర్యాల్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కోల్బెల్ట్ ఎమ్మెల్యేల సహకారంతో ముందుకు పోవాలని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘంఅధ్యక్షులుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అన్న నాయకత్వంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పంచే విషయంలో ఎంతో శ్రద్ధతో ఉన్నారని ఎలక్షన్ ముందు కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని కాంగ్రెస్ పార్టీ తోనే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సరియైన న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరు కార్మికులు ఒక తాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీ తో మమేకమై ముందుకు పోవాలని ముందు జరగబోయే ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను బరి మెజార్టీతో గెలిపించుకొని కార్మికుల సత్త చాటాలని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు కోల్బెల్ట్ ప్రాంతంలో ఉన్న అన్ని ఓబీలను ఒక తాటిపైకి తీసుకువచ్చి కార్మిక హక్కులను సాధిస్తాం సింగరే ణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు సరియైన న్యాయం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలతో తప్పకుండా నెరవేరుస్తామని ఐ ఎన్ టి ఎస్ సి పెద్దల సహకారం కూడా తప్పకుండా తీసుకొని ముందుకు పోవాలని కాంగ్రెస్ పార్టీని కార్మిక క్షేత్రంలో బలోపేతం చేసి పని చేసే ప్రతి కార్మికుడ్ని నాయకునిగా మలిచే విధంగా కోల్ బెల్ట్ ప్రాంతంలో కమిటీలు వేసి కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి సరియైన నిర్ణయం తీసుకొని కార్మికుల పక్షాన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కార్మికులకు భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ముత్యాల సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా లో తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్**

నాగర్ కర్నూల్, యదార్థవాది ప్రతినిధి : ఓటర్ల జాబితా లో తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశించారు. ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు. ఆర్డిఓ. తాసిల్దార్ లతో శుద్ధమైన ఓటర్ జాబితా రూపొందించడం పై వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. జనవరి1.2024 నాటికి 18 సంవత్సరాల వయసు పూర్తి అయిన ఇప్పటికే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ జాబితాలో పేరు నమోదు చర్యలు. తీసుకోవాలని తాసిల్దార్ లను ఆదేశించారు. తమ లాగిన్ ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని బిఎల్ఓ స్థాయిలో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి ఆమోదం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి కానందున ఓటర్లు కొన్నిసార్లు పలుదఫాలుగా దరఖాస్తు చేసుకుంటారని అందువల్ల ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎట్టి పరిస్థితు లోను డబుల్ ఎంట్రీ ఉండటాని కి వీలు లేదని అన్నారు. బి ఎల్ వో లు సక్రమంగా పని చేస్తున్నారా లేదా అనేది బిఎల్ఓ సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. చనిపోయిన ఓటర్లు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు జాబితా చేసుకుని సరైన ఆధారాలు నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఒక పోలింగ్ స్టేషన్లో ఉన్న వాటిని గుర్తించి వారి నుండి దరఖాస్తు తీసుకుని సరిచేయాలని తెలియజేశారు. జనవరి



20. 21వ తేదీన రెండు రోజులు వనపర్తి జిల్లాలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక ఓటర్ నమోదు దినోత్సవం పై గ్రామాలలో పెద్ద ఎత్తున ముందస్తు ప్రచారం చేయించాలని టామ్ టామ్ చేయించి అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నాడు ఉదయం 10 గంటలకే బి ఎల్ వో లు. ముసాయిదా ఓటర్ జాబితాతో తమ పోలింగ్ కేంద్రాలలో హాజరు ఉండాలనిఆదేశించారు. ముఖ్యంగా దివ్యాంగులు ట్రాన్స్ జెండర్ లు ఏ ఒక్కరు మిగిలి పోకుండా నమోదు చేయించాలని అన్నారు. జాబితాలో ఉన్న పి.డబ్ల్యు.డి. 80 సంవత్సరాలు పైబడిన వారి పేర్లను ముసాయిదా ఓటర్ జాబితాలో మార్కింగ్ చేయించాలని తెలియజేశారు. జనవరి 25 నాడు జాతీయ ఓటర్స్ దినోత్సవం నిర్వహణపై ఇప్పటికే సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని ఆదేశించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి సి సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ రాజేష్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్ తదితరులు ఉన్నారు.

## ముగ్గు రూపంలో రాముడీ చిత్ర పటం జీవిత చక్రం

తడ్కల్‌యదార్థవాది : మండల పరిధిలోని ముర్కుంజాల్ గ్రామం లో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా మంగళవారం కనుమ పండుగ ఉత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామం లో కంగ్టి మండల జాగృతి అధ్యక్షుడు కురుమ జ్ఞానేశ్వర్ తన ఇంటి వాకిట్లో ఉప్పర విట్టల్, మోహన్ రాథోడ్, ఉప్పరి దత్తు తో కలిసి రాముడిచిత్రం, ఆయన జీవిత చక్రం అంశాలను తెలుపుతూ ముగ్గు వేసి అలరించారు. రాముడు యోధుడు, కష్టాలు ఎదుర్కొన్న వీరుడు, మాటతప్పని వాడు, గొప్ప పుత్రుడు, తండ్రి అని ముగ్గులో పేర్కొన్నారు.




తలెత్తిన వివాదంతో సమస్య ఉత్పన్నమైందని గుర్తించిన అధికారులు.. జేసీ శ్యామాలదేవి, ఎమ్మెల్యే పాయల్ శంకర్ సమక్షంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. టేడ్ యూనియన్ సభ్యులు, లారీ ఓనర్స్‌తో చర్చలు జరిపి రైతులకు నష్టం కలుగకుండా వెంటనే పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని సూచించారు. దీంతో వ్యవసాయ కార్యాలయ సమావేశ మందిరంలో కాసేపు గందరగోళం ఏర్పడింది.పత్తి బేళ్ల తరలింపు కనీసం ధర ఇవ్వడం లేదని.. లారీ డ్రైవర్లు సైతం సమ్మెలో ఉన్నారని.. పత్తి రవాణా ఇప్పటికిప్పుడు సాధ్యం కాదని లారీ ఓనర్స్ అధ్యక్షుడు తేల్చి చెప్పడంతో జిన్నింగ్ మిల్స్ ట్రేడ్ యూనియన్ సభ్యులు గొడవకు దిగారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో కలుగ చేసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఇరు వర్గాలపై ఫైర్ అయ్యారు. రైతులకు నష్టం జరిగేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని.. జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టి పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ శ్యామలదేవి సైతం లారీ ఓనర్స్ వాదనను తోసి పుచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా లారీ డ్రైవర్ల సమ్మె విరమించినా ఆదిలాబాద్ డ్రైవర్లు సమ్మెలో ఉన్నారని చెప్పడం ఏంటని ఫైర్ అయ్యారు.



ఎంతో వెలుగుల భవితవ్యాన్ని చూడాల్సిన విద్యార్థులు అర్ధాంతరంగా జీవితాలను ముగించుకోవడం అత్యంత బాధాకరం. నయా ఉదారవాద అర్థిక విధానాలు ప్రభుత్వ విద్యకు గండి కొట్టి, కార్పొరేటుకు పట్టం కట్టి, సమిష్టి భావన స్థానే వ్యక్తివాదానికి పాదులు తీసిన పరిణామాల అన్నింటి పర్యవసానమే ఇది. నిన్నగాక మొన్న బెంగళూరులో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడింది. దానికి కొద్ది రోజుల ముందు ఢిల్లీలో ఐఐటి విద్యార్థి రైలు కింద పడి, ప్రాణాలు తీసుకున్నాడు. నీట్, ఐఐటి వంటి కోర్సుల్లో సీట్ల కోసం శిక్షణ ఇచ్చే రాజస్థాన్‌లోని కోటా కోచింగ్ సెంటర్లలో ఆత్మహత్యలు పరిపాటి అయ్యాయి. ఒక్క 2023లోనే అక్కడ 26 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సిఆర్‌బి) సమాచారం ప్రకారం? 2022లో దేశం మొత్తమ్మీద 13,044 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నారు. నవ్వుతూ తుళ్లుతూ చదువుల పర్వాన్ని సాగించాల్సిన తరుణం నేటితరం విద్యార్థులకు ఎందుకని ధోరణిని విద్యార్థులపై మోపాయి. దీనికితోడు సందట్లో సడేమియాలా జొరబడుతున్న విద్య కాషాయీకరణ విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని నిర్వీర్యం చేస్తోంది. నవోత్తేజంతో ఉరకలు వేయాల్సిన విద్యార్థిలోకం వీటన్నిటి మూలంగా నిస్తేజితమవుతోంది. ఒత్తిడిని తట్టుకోలేని, వైఫల్యాన్ని అంగీకరించలేని నీరస గళంగా మారుతోంది. కోటాలో ఆత్మహత్యల నేపథ్యంలో నియమించిన భవానీ సింగ్ దేథా కమిటీ కూడా అదే విషయాన్ని నొక్కి వక్కాణించింది. సమాజంలో చదువులు ఎప్పటినుంచో ఉన్నప్పటికీ- ఈ ఇరవై ఏళ్లలోనే ఇలాంటి విపరీతాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని లోతుగా విశ్లేషిస్తే- విద్య, వైద్యం తదితర రంగాలకు నూతన అర్థిక విధానాలు చేసిన చేటు ఏమిటో అర్థమవుతుంది. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం; కార్పొరేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా విస్తరించే అవకాశాలు కల్పించటం; ప్రయివేటు, కార్పొరేటు చదువులతోనే భవిష్యత్తు వెలిగిపోతుంది అన్న భావనను పెంపొందించటం గడిచిన మూడు దశాబ్దాల్లో విపరీతంగా జరిగిపోయింది. లక్షలు పోసి పిల్లలను చదివిస్తున్న సగటు మధ్య తరగతి కుటుంబాల ఆకాంక్షలు పిల్లల తల్లడిల్లిపోతున్నారు. బతకటానికి అనేక దారులు, అవకాశాలూ ఉన్నాయన్న భరోసా, సాంత్వన వారికి లభించకుండా పోతోంది. ఈ అసహజ, అమానవీయ చదువుల చిత్రాన్ని సమర్పించిన ఉదారవాద అర్థిక విధానాల చట్రాన్ని బద్దలు కొట్టాలి. అప్పుడే ఊపిరి సలపని చదువుల నుంచి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపశమనం లభిస్తుంది. దీనికోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి, యువజన సంఘాలూ, మేధావులూ పూనుకోవాలి. ప్రభుత్వాలు తక్షణం స్పందించి, ఇప్పటివరకూ వివిధ కమిటీలు చేసిన సిఫార్సులను అమలు చేయాలి. ఆటలూ పాటలతో కూడిన చదువు; తలకు, తనకూ బరువు కాని చదువూ విద్యార్థికి అందించాలి. పిల్లల శక్తిని, ఆసక్తిని అంచనా వేసి, తదనుగుణమైన విద్యనే అందించటానికి తల్లిదండ్రుల వైపు నుంచీ ప్రయత్నం జరగాలి. గొప్ప గొప్ప చదువులు, స్థానాలూ, సాధనలూ అవసరమైనవే! కానీ, జీవితం వాటన్నిటికన్నా ముఖ్యమైనది. అందుకనే మన విద్యావ్యవస్థను అమూలాగ్రం పునర్నిర్మించుకోవాలి. చావులూ, సంక్షోభాలూ లేని చదువులు నాగరిక, మానవీయ సమాజానికి నాందీవాచకాలు.

# జీవితంలో ఒక్కసారి అయినా అయ్యప్పస్వామి దీక్ష తీసుకోవాలి

**- అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి**



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి : భక్తిశ్రద్ధలతో అనేక నియమాలతో, ఎంతో నిష్ఠతో నిత్యం స్వామియే శరణమయ్యప్ప అనే మూలమంత్రం స్మరిస్తు అయ్యప్ప మండలకాల దీక్ష ముగించుకుని సోమవారం ఎన్ టి పి సి, టౌన్ షిప్ అయ్యప్పదేవాలయంలో బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ గారి నేతృత్వంలో అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి, గురు స్వాములు క్రిష్ణప్రసాద్, నందం నాగవర్ధన్ రావు లు ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం గాయత్రిమాత దేవాలయం అర్చకులు రాజనరేంద్ర శర్మ, వెంకటేశ్వర ఆలయం పూజారులు వానమామలై రామాచారి, జయేంద్ర సరస్వతిగార్ల ఆశీర్వచనాలు తీసుకుని శబరిమలైయాత్రకి బయలుదేరారు. ఈ సంధర్భంగా అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి మాట్లాడారు. ప్రతిమనిషి జీవితంలో ఒక్కసారి అయినా అయ్యప్పదీక్ష తీసుకుని శభరిమలై వెళ్ళి తలపై ఇరుముడితో పదునెట్టాంబడి ఎక్కి అయ్యప్పస్వామిని దర్శనం చేసుకోవాలి అని అన్నారు. అయ్యప్ప దీక్షముగిసిన కూడ నిరంతరం స్వామివారిని తలుచుకుంటూ ఉండాలి అని అలాగే లోక కల్యానార్థం కోసం మళ్లీ అయ్యప్ప మాలధరించే అవకాశం కల్పించమని కోరినట్లు తెలిపారు. ఇరుముడి సంచిలో ఖచ్చితంగా నెయ్యి నింపిన కొబ్బరికాయని తీసుకువెల్లి అనేతితో హరిహర సుతున్ని అభిషేకించి కొబ్బరికాయని మాత్రం సన్నిధానం అవరణలో ఉన్న అగ్నిగుండంలోని అగ్నికి అహుతి చేస్తారు అనితెలిపారు. శరీరంఅనే కొబ్బరికాయలో తనప్రాణాన్ని నెయ్యిగా పోసి స్వామివారికి అర్పన చేస్తారు అని అన్నారు. కొబ్బరికాయ పైన ఉండే మూడు కన్నులు శివుని నేత్రాలుగా, కొబ్బరికాయ చుట్టూ ఉండే నిలువు చారలు విష్ణు నామాలుగా భావిస్తారు అని కొబ్బరికాయలో నెయ్యి పోయడమంటే సాక్షాత్ అయ్యప్పను అభిషేకించటం అనేది ఇక్కడ భక్తుల విశ్వాసం అని అలాగే భగవంతుని రూపాన్ని ధారణ చేసిన భావనలో ఉంటారు అని తెలిపారు .

అప్పటివరకూ భగవంతుని రూపమై ,అభగవంతుని సన్నిధికి చేరేందుకు చేయూతనిచ్చిన ఆ శరీరంపైన అభిమానాన్ని వదిలేసి, దానిని కొబ్బరి కాయ రూపంలో అగ్నికి అహుతి చేస్తారు అని దానిలోని పరమార్థాన్ని తెలిపారు. యాత్రకు బయలుదేరె ముందు తనఇంటిని సురక్షితంగా కాపాడమని గ్రామదేవతని కోరి యాత్రకు బయలుదేరినట్లు తెలిపారు. అయ్యప్పలు ఇంటి ముందర కొబ్బరికాయ కొట్టి ప్రార్థించగానే, తన పరివార గణములోని ఒక గణమును ఇంటి రక్షణ కోసం ఆదేవత కేటాయిస్తుంది అనేది ఒక నమ్మకం అని తెలిపారు. శబరియాత్ర నుండి తిరిగి వచ్చాక, అయ్యప్పలు ఇంటి గుమ్మానికి కొబ్బరికాయ కొట్టి, ఆశక్తిని పంపిన గ్రామ దేవతకి నమస్కారం చేసి కృతజ్ఞతలు చెప్పుకొని గృహప్రవేశం చేయాలి అని అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి అన్నారు.

# మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకం



వరంగల్, యదార్థవాది ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఆ పార్టీ శ్రేణుల్లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో పావులు కదుపుతోంది. అయితే, ఇదే కోవలో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ సైతం ప్రణాళికలు రచిస్తున్నాయి. ప్రధానంగా మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ పార్లమెంట్ పై ఎలాగైనా జెండా ఎగరెయ్యాలని కాంగ్రెస్ చూస్తోంది. అందులో మెజారిటీ అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ గెలవడం, ఓడిన చోట సంప్రదాయ ఓటు బ్యాంకు ఉండటం కాంగ్రెస్ కు కలిసొచ్చే అంశంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎస్టీ రిజర్వేషన్ స్థానంలో 2014, 2019 ఎన్నికల్లో అతి తక్కువ మెజారిటీతో టీఆర్ఎస్ మహబూబాబాద్ సీటును దక్కించుకుంది.రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ అసెంబ్లీ స్థానాలను ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలోనే గెలిచింది. పార్టీ ఆదేశాల మేరకు గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంపీ స్థానాలపై దృష్టి పెట్టారు. కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపడం కోసం విస్తృతంగా నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎంపికలోనూ అధిష్టానం అచితూచి వ్యవహరిస్తోంది. కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ గత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. మరోసారి అవకాశం ఇవ్వాలా లేదా.. కొత్త వారికి అవకాశం ఇవ్వాలా అనే దానిపై యోచిస్తోంది. బెల్లయ్య నాయక్, పోలీస్ అధికారి నాగరాజులు ఈ సీటు కోసం పోటీ పడుతున్నారు.బీఆర్ఎస్ సైతం మహబూబాబాద్ పార్లమెంటు స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 2014, 2019లో ఈ సీటును టీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మూడోసారి హ్యాట్రిక్ కొట్టాలనే ఆలోచనలో గులాబీ పార్టీ పావులు కదుపుతోంది. ఇందుకోసం గురువారం తెలంగాణ భవన్ లో పార్లమెంటరీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అధిష్టానం సమావేశం నిర్వహించింది. మహబూబాబాద్ లో పార్టీ బలాబలాలు అసెంబ్లీలో ఎన్నికల్లో ఓటమిపై చర్చ జరిపారు. గెలిచే అవకాశం ఉన్న బలమైన అభ్యర్థిని పోటీ లో ఉంచాలని అధినాయకత్వానికి నేతలు సూచించారు. ఎంపీ సీటు కోసం సిట్టింగ్ ఎంపీ కవిత, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లు ప్రధానంగా పోటీ పడుతున్నారు. వీరితో పాటు ఐటీ కమిషనర్, మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ కుమారుడు మోతిలాల్ టిక్కెట్ ఆశిస్తున్నారు.ఇక భారతీయ జనతా పార్టీ సైతం మహబూబాబాద్ ఎంపీ స్థానంపై గురి పెట్టింది. అధికారంలోకి వచ్చే ఏ చిన్న అవకాశాన్ని సైతం వదులుకోకూడదని పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇక్కడ ప్రధానంగా 2019లో ఎంపీగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హుస్సేన్ నాయక్, బానోత్ విజయలక్ష్మి పోటీ పడుతున్నారు. విజయలక్ష్మి భర్త కిషన్ నాయక్ వైఎస్ వర్గీయులుగా కాంగ్రెస్ లో కొనసాగారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి బంగపడడంతో ఎన్నికల ముందు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాలు ఉండగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. భద్రాచలం బీఆర్ఎస్ గెలవగా, మిగతా 6 స్థానాలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు విజయం సాధించారు. 2019లో అతి తక్కువ ఓట్లతో కాంగ్రెస్ ఈ స్థానంలో ఓటమి పాలయ్యింది. ఈ క్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని హస్తం పార్టీ హస్తగతం చేసుకొనే అవకాశాలు లేకపోలేదని పార్టీ నేతలు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల ఓటమిని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి భర్తీ చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు భావిస్తున్నాయి. మెజార్టీ అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొందిన మనకోటపై బీఆర్ఎస్ జెండా ఎగరెయ్యాలని చూస్తున్నాయి. అందుకు అనుగుణంగా ప్రణాళికలు రచిస్తున్నాయి.

# 2,50,000 ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి : మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోనీ కమాన్ పూర్ మండలనీ పెంచికల్పేట గ్రామానికి చెందిన దాడి యశ్వంత్ కి 2,50,000 ఎల్ ఓ సి నీ మంగళవారం ఇప్పించారు. మంథని నియోజకవర్గంలోని కమాన్ పూర్ మండలం పెంచికల్పేట్ గ్రామానికి చెందిన దాడి యశ్వంత్ కిడ్నీ కి సంబంధించిన( 2,50,000 ఎల్ ఓ సి) నీ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి రెండు లక్షల 50 వేల ఎల్ఓసి నీ మంజూరు చేయించి ,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి... దాడి యశ్వంత్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కిటకిటలాడిన మాంసం విక్రయ కేంద్రాలు

## భారీగా పెరిగిన మాంసం ధరలు



విజయనగరం, యదార్థవాది ప్రతినిధి : సంక్రాంతి పండుగ నేపద్యంలో మాంసం ధరలకు రెక్కలు వచ్చాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా, పేద ధనిక అనే తారతమ్యం లేకుండా చాలా మంది ఇళ్ళల్లో మంగళవారం మాంసం వంటలు వండుకొని తింటారు. ఈ నేపద్యంలో ఇదే అదునుగా భావించిన వ్యాపారులు ఒక్కసారిగా మాంసం ధరలను అమాంతంగా పెంచేశారు. మటన్ కేజీ 800 నుంచి 900 కి, చికెన్ 160 నుంచి 200, 240కి పెరిగిపోయాయి. చేపలు 120 నుంచి 150 కి, నాటు కోడి మాంసంకి మరింత గిరాకీ పెరిగిపోయింది. కేజీ మాంసం 700 నుంచి 1000 కి చేరిపోయింది. దీంతో కొనుగోలు దారుల బెంబేలెత్తి పోతున్నారు. ధరలు పెరిగిన తప్పదు కాబట్టి ఇదే అదునుగా వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. ధరలు పెరిగినప్పటికీ పండగ కావడంతో ఉదయం 5 గంటల నుంచి చికెన్, మటన్, చేపలు మార్కెట్లు జనంతో నిండిపోయాయి. గంటల కొద్దీ ఉంటే తప్ప కేజీ మాంసం దొరకని పరిస్థితి అనేక ప్రాంతాల్లో నెలకొంది.

## కాంగ్రెస్ నాయకుని పుట్టినరోజు సందర్భంగా అన్నం ప్యాకెట్లు పంపిణీ

కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి : రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మేకల మారుతి పుట్టినరోజు సందర్భంగా వంద మంది బీదలకు అన్నం పాకెట్లను పంపిణీ చేశారు.కల్వచర్ల గ్రామానికి చెందిన మేకల మారుతి పుట్టిన రోజు సందర్భంగా డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో పేదలకు 100 ఫుడ్ పాకెట్స్ ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే శుభకార్యాలలో అయ్యే ఖర్చులో కొంత మొత్తాన్ని పేదలకు ఒక పూట భోజనము అందివలని ,నిజమైన సంతోషం వాళ్ళ చిరునవ్వులో మరియు ఆశీర్వాదం లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ శరణ్య ని అభినందించడం జరిగింది.అలాగే మీరు కూడా ఎలాంటి కార్యక్రమము చేయాలి అనుకుంటే మమ్ములను సంప్రదిం చండి అని తెలిపారు..ఈ కార్యక్రమంలో అనవెన కుమార్,గొల్లపల్లి అభిలాష్, జంగ సుష్మిత, గోగుల వెంకటస్వామి, లక్ష్మి,కోమకుల సుష్మ, అఖిల్,మనీష్ ,ధనుష్ కుమార్ లు పాల్గొన్నారు..



# చలికాలం.. జీవాలు పదిలం

## మేకలు, గొర్రెలకు వ్యాధులు సోకే అవకాశం అప్రమత్తంగా ఉండాలంటున్న పశువైద్యులు

హుజూరాబాద్ యదార్థవాది ప్రతినిధి : చలి తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నది. దీంతో జీవాల్లో పలు రకాల వ్యాధులు సోకేఅవకాశంఉన్నది.పెంపకం దారు లు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారులు సూచిస్తున్నారు. వాతావరణంలో అకస్మా త్తుగా వచ్చే మార్పులతో జీవాలకు తుమ్ములు, కండ్లు, ముకు నుంచి నీరు కారడం వంటి లక్షణాలు కని పిస్తుంటాయి. క్రిములతో సోకే అంటువ్యాధులతో పాటు అరు బయట తినడంతో శ్వాస కోశంలోకి వచ్చే కణాలతో వ్యాధులు వస్తాయి.

పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే..: వ్యాధుల నివారణకు గానూ జీవాలకు గాలి, వెలుతురు సరిగ్గా వచ్చే విధంగా చూడాలి. వాతా వరణం అనుకూలంగా లేనప్పుడు జీవాలను బయటకు వదలకూడదు. పాకలను శుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధులు సోకినప్పుడు పశువైద్యాధికారులను సంప్రదించాలి. చలికాలంలో



పీపీఆర్ వ్యాధి సోకిన జీవాలు పారిన పెండ, ముకు, కండ్ల నుంచి వచ్చే ద్రవాలతో వైరస్ మరింత వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. జీవాలకు ముకు నుంచి నీళ్ల కారడం ప్రారంభమై, ఒకటి, రెండు రోజుల్లో చీమిడి రూపంలోకి మారుతుంది. కండ్లు ఎర్రబడి నీరు కారుతుంది. నోటి లోపలి పొర దెబ్బతిని, చిగుళ్ల పొర సెక్రోసిస్ చెందవచ్చు. ఊపిరితిత్తులకు వ్యాధి సోకడం వల్ల దగ్గు వస్తుంది. దీంతో జీవాలు నీళ్ల పారడంతో మూడు నాలుగు రోజుల్లోనే చనిపోయే అవకాశం ఉంటుంది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



తెలుగు బిగ్ బాస్ తో పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ దివి ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో స్టార్ హీరోయిన్స్ దివి వావ్ అనిపించింది. థైస్ అందాలను చూపిస్తూ నడుము అందాలతో కవ్విస్తున్న దివి ఫోజ్ కి ప్రతి ఒక్కరు కూడా వావ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు దివి ఫోజ్ లు ఇచ్చిందని నెటిజన్స్ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ అమ్మడు సినిమాల విషయానికి వస్తే హీరోయిన్ గా ఛాన్స్ లు రాకున్నా కూడా చిన్న చిన్న పాత్రల్లో ఛాన్స్ లు దక్కించుకుంటూ ఉంది. మరో వైపు వెబ్ సిరీస్ ల్లో కూడా ఈ అమ్మడికి ఆఫర్లు వస్తున్నాయి. ముందు ముందు ఈ అందంతో స్టార్ హీరోల సినిమాల్లో ఐటెం సాంగ్స్ లు అయినా చేసే అవకాశాలు దక్కించుకుంటుందేమో చూడాలి.

# పూరీని గుర్తు చేసుకుంటున్న మహేష్ ఫ్యాన్స్..!



స్టార్ తో సినిమా అంటే ఆ ఇమేజ్ కి తగిన కథ అందుకు తగిన కథనం ఉంటేనే ఫ్యాన్స్ కి అంచనాలను అందుకుంటుంది. స్టార్ హీరో వీరాభిమానులు ఆ హీరోని జస్ట్ అలా నిలబెట్టినా సరే వావ్ అనేస్తారు. అది ఎవరైనా చేస్తారు కానీ ఆ స్టార్ తో మ్యాజిక్ చేసిన వారిని మాత్రం ఎప్పుడు గుర్తు పెట్టుకుంటారు. సూపర్ స్టార్ మహేష్ విషయంలో అలా మ్యాజిక్ చేసిన డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ని ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు సూపర్ స్టార్ ఫ్యాన్స్. అలా ఎందుకు అంటే సంక్రాంతికి వచ్చిన సూపర్ స్టార్ మహేష్ గుంటూరు కారం లో కేవలం మహేష్ ఎఫర్ట్ తప్ప మిగతా ఏది కనిపించలేదు. త్రివిక్రం ఎందుకో తన మార్క్ చూపించలేకపోయాడని ఓపెన్ టాక్. మహేష్ మాత్రం రమణ పాత్రలో రఫ్ఫాడించాడు. సినిమా మొత్తం తనే అన్నట్టుగా కామెడీ, ఎమోషన్, యాక్షన్ ఇలా అన్ని విధాలుగా తన ఫుల్ ఎఫర్ట్ పెట్టేశాడు. మామూలుగా అయితే స్టార్ హీరోల సినిమాల్లో డైరెక్షన్ పాళ్లు చాలా ఉంటే హీరో తాలూకా కష్టం తెర మీద కాస్త కనబడుతుంది. కానీ గుంటూరు కారం విషయంలో మహేష్ కష్టం చాలా ఉంటే గురూజీ పనితనం తక్కువ అన్నట్టు వినిపిస్తుంది. ఈ విషయం మీదే సూపర్ స్టార్ మహేష్ ని పర్ఫెక్ట్ గా వాడుకున్న డైరెక్టర్స్ గురించి సూపర్ స్టార్ ఫ్యాన్స్ ప్రస్తావిస్తున్నారు. ఈ లిస్ట్ లో టాప్ ప్లేస్ లో ఉన్నాడు పూరీ జగన్నాథ్. మహేష్ తో పూరీ చేసిన రెండు సినిమాలు రెండు సూపర్ హిట్లే. మొదట వచ్చిన పోకిరి గురించి అందరికీ తెలిసిందే. ఇండస్ట్రీ రికార్డులను సైతం తిరగరాసిన ఘనత ఆ సినిమాది. మహేష్ పండుగాడి పాత్రలో క్లాసు మాసు అనే తేడా లేకుండా దుమ్ము దులిపేశాడు. ఇక నెక్స్ట్ వచ్చిన బిజినెస్ మెన్ సినిమా కూడా అంతే. సూర్య భాయ్ గా మహేష్ ని మరో యాంగిల్ లో చూపించి వావ్ అనిపించాడు పూరీ. మహేష్ స్టామినాని.. యాక్టింగ్ టాలెంట్ ని పర్ఫెక్ట్ గా వాడుకున్నాడు. ఈ ఇద్దరి కాంబోలో థర్డ్ ప్రాజెక్ట్ గా జన గణ మన చేయాలని అనుకున్నారు. కానీ పూరీ ట్రాక్ తప్పేయడంతో మహేష్ ఆ ఛాన్స్ ఇవ్వలేదు. గుంటూరు కారం సినిమా చూశాక పూరీ జగన్నాథ్ మాత్రమే మహేష్ ని 100కి 100 శాతం వాడుకున్నాడని.. సూపర్ స్టార్ ఇమేజ్ కి తగినట్టుగా కథ కథనాలు రాసుకుంటాడని గుర్తు చేసుకుంటున్నారు. ఎంతైనా మహేష్ కి రెండు మర్చిపోలేని హిట్లు ఇచ్చిన డైరెక్టర్ కదా ఫ్యాన్స్ కి అలా గుర్తుండిపోతుంది అంతే.

# సంక్రాంతి సినిమాల సందడి





సంక్రాంతి సీజన్ వస్తుందంటే సినిమాల సందడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోల దగ్గర నుంచి చిన్న హీరోల వరకూ సినిమాలను రిలీజ్ చేయడానికి అదే సరైన సమయం అని చాలామంది దర్శక నిర్మాతలు నమ్ముతారు. అందుకే ముందుగానే తేదీలనూ ప్రకటిస్తుంటారు. ప్రతిసారిలానే ఈసారీ బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ నెలకొంది. తెలుగులో అగ్ర తారలైన నాగార్జున,వెంకటేశ్,మహేశ్ బాబుతో పాటు చిన్న హీరో సజ్జా తేజ నటించిన సినిమాలు ప్రేక్షకులను అలరించాయి. నాసామి రంగా, సైంధవ్,గుంటూరు కారంతో పాటు, మనుమాన్ చిత్రాలు సంక్రాంతిబరిలో నిలిచాయి. మొత్తంగా సంక్రాంతి సినిమాలు బాగానే డబ్బు చేసుకున్నాయి. సంక్రాంతి పండగ సందర్భంగా నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ 'గుంటూరు కారం' జనవరి 12న విడుదలైతే, అదే రోజు చిన్న సినిమా 'హనుమాన్' కూడా విడుదలైంది. ఈ సినిమాకి ప్రశాంత్ వర్మ దర్శకుడు, తేజ సజ్జ కథానాయకుడు. తరువాత జనవరి 13న సీనియర్ నటుడు వెంకటేష్ నటించిన 'సైంధవ్' విడుదలయింది, దీనికి శైలేష్ కొలను దర్శకుడు. జనవరి 14న నాగార్జున, అల్లరి నరేష్, రాజ్ తరుణ్ నటించిన 'నా సామిరంగ'

## హనుమాన్ అతిపెద్ద విజయం

విడుదలైంది. విజయ్ బిన్ని మొదటిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇది, ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చారు. సినిమా కూడా సంక్రాంతి పండగలో భాగం, అందుకే చిత్ర పరిశ్రమలో కూడా సంక్రాంతి పండగ సెలవులని వ్యాపారానికి అనుగుణంగా మలుచు కోవడానికి నిర్మాతలు ఈ పండగకి సినిమాలు విడుదల చేస్తారు. మామూలుగా అయితే రెండు సినిమాలు ఒకేరోజు విడుదలవుతాయి, కానీ ఇలాంటి పండగలప్పుడు నాలుగు సినిమాలు విడుదలైనా, ప్రేక్షకులు చూస్తారని నిర్మాతల భరోసా. అందుకే ఇలా నాలుగు సినిమాలు వేటికవే వైవిధ్యంగా వున్నవి ప్రేక్షకులని అలరిస్తాయని అనుకున్నారు. మొదటి రోజు రెండు సినిమాలు విడుదలయ్యాయి. ప్రశాంత్ వర్మ కొంతవరకు గ్రాఫిక్స్ వుపయోగించి తెలుగులో సూపర్ హీరో చిత్రాన్ని ఈ 'హనుమాన్' సినిమాతో ప్రేక్షకులకి పరిచయం చేసాడు. ఇందులో తేజ సజ్జ సూపర్ హీరో గా నటించాడు. ఈ సినిమాకి మొదటి రోజు థియేటర్స్ కొందరు ఇవ్వలేదు, అందుకని ఈ సినిమా ప్రీమియర్ ఆటలు ఎక్కువ వేసుకున్నారు. సంక్రాంతి సినిమాలల్లో ముందు విడుదలైంది ఈ 'హనుమాన్' సినిమానే. అయితే అనూహ్యంగా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ, అనుకున్నదానికంటే చాలా పెద్ద విజయం సాధించింది 'హనుమాన్' సినిమా.

ప్రేక్షకులు ముఖ్యంగా పిల్లలు ఈ సినిమాని చూడటానికి ఎగబడ్డారు అనే చెప్పాలి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, ఈ సినిమా, అటు హిందీ మాట్లాడే ప్రాంతాలలోనూ, అటు విదేశీ మార్కెట్ లోనూ సంచలనాలు సృష్టిస్తోంది. ఐదో రోజు కూడా ఈ సినిమాకి చాలా పెద్ద డిమాండ్ వుంది, అంటే ఈ సినిమా ఎంత విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. 'హనుమాన్' ఇంత పెద్ద విజయాన్ని సాధిస్తాడని ఊహించలేదు.

# శింబు సరసన నటించాలన్నదే కోరిక



తెలుగు, హిందీ భాషా చిత్రాల్లో నటించిన ఢిల్లీ భామ దేవియాని శర్మ కోలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు తహతహలాడుతున్నారు. ముఖ్యంగా కోలీవుడ్ మోస్ట్ బ్యాచిలర్ శింబు సరసన నటించాలని తెగ ఆరాటపడుతున్నారు. తన జీవితాశయం కూడా శింబు సరసన నటించడమేనని అంటున్నారు. 2021లో 'రొమాంటిక్' అనే చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమైన దేవియాని శర్మ... పలు రకాల నృత్యాల్లో శిక్షణ పూర్తి చేశారు. తన తమిళ సినీ రంగ ఎంట్రీపై ఆమె స్పందిస్తూ.. 'తెలుగు, హిందీ భాషా చిత్రాల్లో నటించినప్పటికీ.. తమిళంలో నటించాలన్న కోరిక బలంగా ఉంది. ముఖ్యంగా శింబు సరసన నటించాలన్నదే నా జీవితాశయం. కేవలం హీరోయిన్‌గానే కాకుండా, ప్రేక్షకులను మెప్పించే అన్ని రకాల పాత్రలు చేసే నటిగా గుర్తింపు పొందాలి. కీర్తి సురేష్, సాయిపల్లవి నాకు ఎంతో ఇష్టమైన హీరోయిన్లు. వీరే నాకు ఆదర్శం. శింబు సరసన నటించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా. ఇందుకోసం ముమ్మరంగా నా వంతు కృషి చేస్తున్నా' అని దేవియాని శర్మ పేర్కొన్నారు. దేవియాని శర్మ ఇటీవల నటించిన వెబ్ సిరీస్‌లన్నీ మంచి ఆదరణను పొందిన విషయం తెలిసిందే. ముఖ్యంగా 'సేవ్ ద టైగర్స్', 'సైతాన్' వెబ్ సిరీస్‌లలో దేవియాని శర్మ నటనకు మంచి గుర్తింపు వచ్చింది. బోల్డ్ సీన్స్‌ని కూడా ఆమె ధైర్యంగా చేయడంతో.. ప్రస్తుతం ఆమెకు ఆఫర్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఆమెకు కోలీవుడ్ నుండి పిలుపు వచ్చినట్లుగా తెలుస్తోంది. త్వరలోనే ఆమె కోలీవుడ్‌లోనూ బిజీ నటిగా మారతాననే ధీమాని వ్యక్తం చేస్తోంది.

# చీరకట్టులో బలగం కావ్య..



తెలుగులో ఎన్నో చిత్రాల్లో బాలనటిగా నటించి అలరించిన కావ్య కళ్యాణ్ రామ్.. బలగం సినిమాతో సూపర్ ఫేమ్ సంపాదించుకుంది. 2023లో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ సినిమాతో ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ప్రియదర్శికి జంటగా నటించి తన సహజ నటనతో ఆకట్టుకుంది. ప్రత్యేక ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది ఈ అమ్మడు. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫొటోలను అప్డేట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. క్రేజీ ఔట్ ఫిట్స్ లో దిగిన ఫొటోలను తన అభిమానులతో పంచుకుంటోంది. మోడ్రన్ డ్రెస్సులతోపాటు చీరలు, హాఫ్ శారీల్లో కూడా అందాలను ఆరబోస్తోంది. కుర్రకారు మతులను పోగొడుతోంది. సంక్రాంతి స్పెషల్ గా చీర కట్టుకుని ఫొటోలు దిగింది ఈ అమ్మడు. పండుగ శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్ చేసింది. భోగి మంటలు వెలుగుతున్నట్లు కామెంట్లు ఉండాలంటూ క్యాప్షన్ ఇచ్చింది. కావ్య కొత్త పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. చీరకట్టులో ముద్దుగుమ్మ కుందనపు బొమ్మలా కనిపిస్తోందని కామెంట్లు పెడుతున్నారు. సంక్రాంతి పండగంతా ఈ అమ్మడి చిరునవ్వులోనే దాగుని ఉందని అంటున్నారు. వైలెట్ కలర్ బ్లౌజ్, క్రీమ్ కలర్ శారీలో అమ్మడి లుక్ అదిరిపోయిందని చెబుతున్నారు. గంగోత్రి, స్నేహమంటే ఇదేరా, ఠాగూర్, అడవి రాముడు, బన్నీ, సుభాష్ చంద్రబోస్ చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది కావ్య. గతేడాది మసూద మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. హారర్ జోనర్ లో తెరకెక్కిన ఆ మూవీ హిట్ టాక్ తెచ్చుకుంది. తిరువీర్, సంగీత ప్రధాన పాత్రలు చేసిన ఈ చిత్రంలో కావ్య పాత్ర నిడివి తక్కువే అయినా.. ఉన్నంతలో మెప్పించే ప్రయత్నం చేసింది. ఇక రెండో సినిమా బలగంతో బ్లాక్ బస్టర్ అందుకుంది. తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఈ మూవీకి గాను అనేక అవార్డులను కూడా దక్కించుకుంది. వరుస రెండు హిట్ లు కొట్టిన ఈ బ్యూటీ నటించిన మూడో సినిమా ఫ్లాప్ అయింది. కోడూరి సింహ హీరోగా నటించిన ఉస్తాద్ మూవీతో హ్యాట్రిక్ కొడదామనుకున్న కావ్యకు నిరాశే ఎదురైంది. మరి కావ్య కెరీర్ ఎలా ఉంటుందో చూడాలి.

# నెట్టింట్ వైరల్‌గా కంగువా పోస్టర్లు




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన ఈ మూవీ గ్లింప్స్ వీడియో, కంగువ పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఇప్పటికే పొంగళ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రిలీజ్ చేసిన కొత్త లుక్‌లో సూర్య చేతికి టాటూస్ ఉండటం చూడొచ్చు. ముందుగా ప్రకటించిన ప్రకారం కంగువ సెకండ్ లుక్ విడుదల చేశారు. సెకండ్ లుక్‌లో ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని కనిపిస్తుండగా.. మరోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తున్నట్టుగా మెస్మరైజ్ చేస్తున్నాడు సూర్య. కంగువలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీడియోల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ 3డీ ఫార్మాట్‌లో సందడి చేయనుంది. సూర్యకు బ్లాక్ బస్టర్ ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ కంగువ చిత్రానికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. గతానికి, ప్రస్తుతకాలానికి మధ్య ఉండే కనెక్షన్‌తో సాగే స్టోరీలైన్ ఆధారంగా కంగువ తెరకెక్కుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. సూర్య మరోవైపు సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య 43లో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. ఇటీవలే సూర్య.. కంగువ కోసం నా చివరి షాట్ పూర్తయింది. కంగువ నాకు చాలా ప్రత్యేకం. మిమ్మల్ని అందరికీ స్క్రీన్‌పై చూసేందుకు ఎక్షయిటింగ్‌గా ఎదురుచూస్తున్నానని ట్వీట్ చేస్సి ÷నైల్ అప్‌డేట్ అందించాడని తెలిసిందే. ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక



# అంతుచిక్కని...పులుల మృతి



అదిలాబాద్, : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దరిగాం అటవి ప్రాంతంలో జనవరి 6న, 8వ తేదీల్లో రెండు పులులు చనిపోవడం తెలిసిందే. అయితే పులుల మృతిపై అటవీ శాఖ అధికారులపై విమర్శలు వచ్చాయి. అప్రమత్తమైన అధికారులు విచారణ చేపట్టి.. వాంకిడి మండలం రింగారెట్ గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీ యువకులు ఉద్దేశపూర్వకంగా పులులను చంపినట్టు నేరం మోపి.. వారిని రిమాండ్ కు పంపించారని ఆదివారం మానవ హక్కుల వేదిక రాష్ట్ర కమిటీ నిజనిర్ధారణ జరిపింది. ఆదివాసి యువకులైన కోవగంగు, ఆత్రం జలపతులను వెంటనే విడుదల చేయాలని, వారు ఏమైనా నేరం చేసి ఉంటే మానవతా దృక్పథంతో వ్యవహరించి వదిలివేయాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేసింది. పులుల బారిన మనుషులు, పశువులు చనిపోకుండా ఏం రక్షణ చర్యలు తీసుకుంటుందో ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. పులులను మానవ సంచారంలేని పరిమిత, నిర్దిష్ట అటవీ ప్రాంతానికి మాత్రమే పరిమితం చేసి వాటిని సంరక్షించాలని కోరారు. పులుల సంరక్షణ మానవాళికి శిక్షగా మారకూడదని మానవ హక్కుల వేదిక తరపున డిమాండ్ చేశారు. ఈ నిజ నిర్ధారణ కమిటీలో మానవ హక్కుల వేదిక బృందం రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య, అసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కాంబ్లీ అతీష్, సభ్యులు ఆత్రం సాయుధ, నూతన్, మరప సురేష్ లు ఉన్నారు.వాంకిడి మండలం రింగారెట్, చెరుకుపల్లి, దరిగాం గ్రామాల నుండి ఆదివాసీ ప్రజలు పశు సంపద, అహారం కోసం దరిగాం అడవికి వెళ్తారు. ఈ క్రమంలో రింగారెట్ గ్రామానికి చెందిన కోవా గంగు యొక్క ఆవు నెల రోజుల క్రితం దరిగాం అడవిలో తప్పిపోయింది. ఆవు తిరిగి వస్తుందేమోనన్న ఆశతో, దాని యజమానిఅటవీ అధికారులకు ఫిర్యాదు చేయలేదు. కాగజ్ నగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ పరిధిలోకి వచ్చే దరిగాం అడవిలో పులి చనిపోయింది అని గ్రామస్తులు సమాచారం ఇస్తే తప్ప అటవీ అధికారులకు తెలియలేదు. ఈ క్రమంలో రెండు రోజుల తరువాత మరో పులి చనిపోయింది. వారు పులులు చనిపోవటానికి పరిసర ప్రాంతాల రైతులు లేదా పశుకాపరులే కారణమై ఉంటారని అనుమానంతో ఒక 12 ఏళ్ల బాలున్ని అదుపులోకి తీసుకున్నారని స్థానికులు చెబుతున్నారు. కోవగంగు, ఆత్రం జలపతులే పులుల మరణానికి కారణమని ఆ బాలుడితో చెప్పించారు. కోవగంగును, ఆత్రం జలపతితో పాటు మరి కొంత మంది ఆదివాసీ యువకులను అదుపులోకి తీసుకొని తీవ్రంగా కొట్టినట్టు వారి బంధువులు ఆరోపిస్తున్నారు. కేవలం దెబ్బలకు తట్టుకోలేక మాత్రమే తాము చేయని నేరాన్ని ఒప్పుకుంటున్నామని గంగు, జలపతులు చెప్పారని.. వారి బంధువులు మానవ హక్కుల వేదిక బృందానికి తెలిపారు. కోర్టులో ఈ నేరం రుజువైనా, కాకపోయినా పులుల మరణాలకు గల కారణాలనూ, అడవులలో ఆదివాసుల పరిస్థితినీ మానవీయ కోణంతో పరిశీలిస్తేనే అర్థం అవుతాయని మానవ హక్కుల వేదిక పేర్కొంది. పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు!: అడవులు పులులకే కాదు ఆదివాసులకు కూడా సొంతం. అడవుల్లో ఈరోజు పులులకే కాదు ఆదివాసులకు, వారి పశుసంపదకు కూడా రక్షణ లేదు. గత సంవత్సరం సిడాం భీము అనే పత్తి రైతుపై పులి దాడి చేసి చంపేసింది. కనీసం నెల రెండు నెలలకు ఒక ఆవు లేదా ఎద్దు, ఇంకా అనేక గొర్రెలు, మేకలు పులుల బారినపడి చనిపోతున్నాయి. పులుల బారిన పడి చనిపోయే గొర్రెలకు, మేకలకు పరిహారం ఇచ్చే వెసులుబాటు చట్టంలో లేదట.. మనుషులకు, ఎద్దులకు మాత్రం ప్రభుత్వం, అటవీ అధికారులు నామమాత్రపు పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. కానీ పులులు చనిపోతే మాత్రం ఆదివాసీ ప్రజలను జైల్లకు పంపుతున్నారు. పాలకులూ.. సమాజం.. పులులకు ఇచ్చే విలువను మనుషులకు ఇవ్వకపోవడం మాని, మానవీయ దృక్పథంతో ఈ విషయాన్ని చూడాలన్నారు.

## అమ్మవారి ఆలయంలో ఆత్మార్పణం

### గొంతు కోసుకుని మరణించిన భక్తుడు

భోపాల్, : ఓ భక్తుడు ఆలయంలో గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అమ్మవారికి ఆత్మార్పణం చేసుకునే క్రమంలో ఇలా పాల్పడ్డట్లుగా తెలుస్తోంది. రక్తపు మడుగులో పడి ఉన్న భక్తుడిని చూసి స్థానికులు షాక్ అయ్యారు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని మెహర్ జిల్లాలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన లల్లారామ్(37) మెహర్ జిల్లాలోని శారద మాతా ఆలయానికి సోమవారం రాత్రి చేరుకున్నాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో లల్లారామ్ గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రక్తపు మడుగులో పడి ఉన్న భక్తుడిని గమనించిన స్థానికులు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న మెహర్ పోలీసులు.. డెడ్‌బాడీని స్వాధీనం చేసుకున్నారు. భక్తుడికి సమీపంలో ఉన్న కత్తిని స్వాధీనం చేసుకున్నారు. భక్తుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గతంలో ఈ ఆలయంలో కొంత మంది భక్తులు తమ నాలుకలను కోసుకునేందుకు యత్నించి నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఇక ఈ ఆలయానికి ప్రతి రోజు కొన్ని వందల మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటారని తెలిపారు.

## సామాజిక-ఆర్థిక అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కేంద్ర మంత్రి



హైదరాబాద్ యదార్థవాది జనవరి 16: హైదరాబాద్ బోరబండ అంబేద్కర్ నగర్ లో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం ప్రధానమంత్రి స్వనిధి కింద అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఇవి వారి సమగ్ర అభివృద్ధికి సామాజిక-ఆర్థిక అభ్యున్నతికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కుటుంబాలకు సామాజిక భద్రత కల్పిస్తూఅర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర పథకాలు చేరువ చేయాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలు మొదలు పెట్టాం అని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా 2024 నూతన సంవత్సర క్యాలెండర్ తో పాటు ప్రభుత్వ పథకాలు పై ప్రచురించిన బ్రోచర్లను కేంద్ర మంత్రి విడుదల చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పీఎం జీవన జ్యోతి బీమా యోజన సురక్ష బీమా యోజన పీఎం కిసాన్ పీఎం అటల్ పెన్షన్ యోజన ముద్ర యోజన తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని బొరబండ బస్తీ వాసులు వీక్షించారు. ముందుగా వైద్య శిబిరంతో పాటు ఉచిత గ్యాస్ కనెక్షన్ సామాజిక బీమా పథకాల జారీ చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వివిధ పథకాలతో లబ్దిపొందిన పలువురు తమ అనుభవాలు పంచుకున్నారు. స్వయం సహాయక సంఘాలు సభ్యులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు వాలంటీర్లు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఇనప చక్రాలతో తారు రోడ్డు పైకి వస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్ పిమెదక్



యదార్థవాది ప్రతినిధి: ట్రాక్టర్ లకు ఇనప చక్రాలతో తారు రోడ్లు సిమెంట్ రోడ్లపై నడిపడంతో రోడ్లు చెడిపోతున్నాయి ఇకపై రోడ్లపైకి ఇనప చక్రాలతో వస్తే కఠిన చర్యలు ఉంటాయనిమెదక్ జిల్లా ఎస్.పి డా. బి.బాలస్వామి అన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి ఇనప చక్రాలను ఉపయోగిస్తారు. వీటితో రోడ్లపై రావడం వల్ల రోడ్లు ధ్వంసం అవడంతో ద్విచక్ర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవు కొన్నిసార్లు ప్రమాదాలకు గురవుతున్నారు కాబట్టి ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల వాడాలి తప్ప రోడ్డుపైకి వస్తె ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్రిక ప్రకటనలోతెలిపారు.

## మీ ఇంట్లో ఒకడిగా ఉంటా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా..

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ యదార్థవాది ప్రతినిధి: సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం సనుగుల దేవుని తండా గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. ఇటీవల మరణించిన దేవుని తండా సర్పంచ్ భూక్య పంతులు నాయక్ గంగాధర రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గా ఎన్నికై తొలిసారి సనుగుల గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన చందుర్తి మండల ప్రజలతో పాటు సనుగుల దేవుని తండా గ్రామాల ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి గొప్ప విజయాన్ని కట్టబెట్టిన మీకు రుణపడి ఉంటానని మీరు ఓటు వేసి నన్ను ఆశీర్వదిస్తే ప్రభుత్వ పెద్దలు తనకు ప్రభుత్వ విప్ గా మరో మెట్టెక్కించారని ఎన్నికల ప్రచారంలోమీకిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ మీ ఇంట్లో ఒకడిగా ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో భాగంగా మొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిందని రాజీవ్ ఆరోగ్య శ్రీపథకం కింద పది లక్షల వరకు అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ప్రథమ స్థానంలో ఉందాం

**సిద్దిపేట నియోజకవర్గంలో వంద శాతం ఫలితాలు సాదించేల సమిష్టి కృషి చేద్దం**

**తల్లితండ్రులు మనోధైర్యంన్ని.. విద్యార్థులకు ఇవ్వాలి**

**పడి మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకోవాలి**

**ఎమ్మెల్యే తన్నీరు తన్నీరు హరీష్ రావు**



సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి: సిద్దిపేట నియోజకవర్గంలో పది ఫలితాల్లో ప్రథమ స్థానం లో నిలిచేల కల్సి కట్టుగా పని చేయాలి అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు మంగళవారం నియోజకవర్గం విద్యాధికారులు ప్రభుత్వ పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు మోడల్ స్కూల్స్ కస్తూర్బ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న పది పరీక్ష ఫలితాల్లో గత స్ఫూర్తి కొనసాగించి సిద్దిపేట నియోజకవర్గం 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు వచ్చే విధంగా సమిష్టి కృషి చేయాలి ఎప్పటిలాగా పదవ తరగతి పరీక్ష ఫలితాల పై దృష్టి పెట్టాలని సూచించారు. సిద్దిపేటకు ఉన్న ప్రతిష్టను కొనసాగింపుగాఇప్పటికే సెలబస్ పూర్తి అయి ప్రత్యేక తరగతులు మొదలు కావచ్చని ప్రభుత్వ పాఠశాల లు అంటే పెద పిల్లలు ఎక్కువ గా ఉంటారు ఈ సమయం లో విద్యార్థిని విద్యార్థులకు ఆత్మవిశ్వాసం నింపాలన్నారు. నేటి నుంచే పది ఫలితాల పై ప్రణాళిక తయారు చేసుకోని ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ రోజు నుంచి రెండు నెలలు తల్లితండ్రులు మనోధైర్యంన్ని పిల్లలకు ఇవ్వాలన్నారు. పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయులు భాధ్యత తీసుకొవలి త్వరలో ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతానని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యా శాఖ నోడల్ అధికారి రామస్వామి ఎం ఈ వో లు శ్రీనివాస్ రెడ్డి యాదవ రెడ్డి దేశి రెడ్డి లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ జైపాల్ రెడ్డి 82వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



నాగర్ కర్నూల్, యదార్థవాది ప్రతినిధి : కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత సూదిని జైపాల్ రెడ్డి 82వ జయంతి వేడుకలను పీవీఎన్ఆర్ మార్గ్ స్ఫూర్తి స్థల్ లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు × ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి ఘాట్ వద్ద అయనకు నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ? కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి పాటించిన నైతిక విలువలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. జైపాల్ రెడ్డి ఓ మహా నాయకుడు దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక ముద్రను వేసున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో చాలా కీలక పాత్ర పోషించారని, హైదరాబాద్ కు మెట్రో రావడంలో జైపాల్ రెడ్డి కృషి ఎంతో ఉందని, జైపాల్ రెడ్డి గారి చొరవతోనే కల్వకుర్తి ఎత్తిపోత పథకం సాకారమైందని ఉమ్మడి పాలమూరు జిల్లా సస్యశ్యామలం అయ్యేందుకు అయనే పునాదులు వేశారని, దేశానికి, రాష్ట్రానికి జైపాల్ రెడ్డి ఎంతో సేవ చేశారని కొనియాడారు. అయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు. దేశానికి, రాష్ట్రానికి అయన చేసిన సేవలుగా గుర్తుగా జైపాల్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీ మల్లు రవి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రేపటి నుండి కృష్ణ బ్రిడ్జి పై నుండి వాహనాల రాకపోకలు 45 రోజుల వరకు బంద్..

### నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్

నాగర్ కర్నూల్, యదార్థవాది ప్రతినిధి : నారాయణపేట జిల్లాలోనీ కృష్ణ బ్రిడ్జి నుండి రాయచూర్ కి వెళ్లే వాహనాలను పూర్తిగ రేపటి నుండి రేపటి నుండి అనగా (బుధవారం 17. 01.2024 ఉదయం 5:00 గంటల నుండి 45ల వరకు బంద్ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణ (బ్రిడ్జ్) వంతెన ను కర్ణాటక ప్రభుత్వం మరమ్మత్తులు చేయు సందర్భంగా ఔఊ-167 రహదారిని బంద్ చేయడం జరుగుతుందని కృష్ణా, మక్తల్, మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారుల కు అవగాహన నిమిత్తం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైచూర్ కి వెళ్ళే వారు మరికల్ సబ్ స్టేషన్ నుండి చిత్తనూరు, అమరచింత జూరాల డ్యాం, గద్వాల్ మీదుగా కేటీ దొడ్డి రాయచూర్ కు డైవర్షన్ చేయడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. వాహనదారులు గమనించగలరు, పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.



## 18న గజ్వేల్ కృతజ్ఞతాసమావేశం

గజ్వేల్ యదార్థవాది ప్రతినిధి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిద్దిపేట జిల్లా గజ్వేల్ నుండి మూడోసారి శాసనసభ్యునిగా గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా సాధించిన సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞత సమావేశం ఈ నెల18న గజ్వేల్ శోభా గార్డెన్ లో సమావేశం ఎర్పాటు జరుతున్నయని కొండపాక మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి రైతుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మన ప్రియతమా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు గెలుపునకు కృషిచేసిన ప్రతి ఒక కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపేందుకు వీలుగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఈ సమావేశానికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి వంటేరు ప్రతాప్ రెడ్డి బీఆరెస్ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొంటారనిఅయన అన్నారు.

## కొత్తకొండ జాతరలో ఘర్షణ

### చెలరేగిపోయిన అల్లరిమూకలు

హన్మకొండ యదార్థవాది ప్రతినిధి : హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ జాతరలో అల్లరి మూకలు చెలరేగిపోయాయి. ఎంతో అట్టహాసంగా కొనసాగుతున్న కొత్తకొండ బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం పోలీసులు వైఫల్యంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. అర్ధరాత్రి కొత్తపల్లి నుండి తరలివచ్చిన ఎడ్లబండ్ల గుడి చుట్టూ తిరుగుతున్న సమయంలో అల్లరి మూకలు జాతరలో అలజడి సృష్టించాయి. జాతర పర్యవేక్షించాల్సిన పోలీసులు ఎక్కడ కనిపించకపోవడంతో అల్లరి మూకలు దాడులు చేసుకొని తీవ్రంగా కొట్టుకున్నారు. గతంలో చూసిన జాతర్లను భక్తులు భయాందోళనకు గురయ్యారు. బ్రహ్మోత్సవాలు మొదటి నుండి కూడా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు తప్ప భక్తులకు భద్రత విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. పోలీసుల వ్యవహారాన్ని మరవకముందే రాత్రి జరిగిన అల్లరి మొక్కల దాడిని కంట్రోల్ చేయలేదని అల్లరి మూకల దాడులు పూర్తయ్యాక పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.1-3-183/40/46/29, GHANDHI NAGHAR, HYDERABAD-500080 TELANGANA STATE. CELL:8500765666, 9491330519.